ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 18, మే 2025 16 పేజీలు





16వ పేజీలో...

# రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో ఏ రాష్ట్రానికీ లేదు

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

# వీధి వ్యాపారుల ప్రాంగణం తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్
కొనుగోలుదారుల రద్దీ దృష్ట్యా మరిన్ని వసతులు ఏర్పాటు

2వ పేజీలో...



# మావోయిస్టుల కోటకు బీటలు..

2వ పేజీలో...
















# వీధి వ్యాపారుల ప్రాంగణం తీర్చిదిద్దాలి





## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

## కొనుగోలుదారుల రద్దీ దృష్టా మరిన్ని వసతులు ఏర్పాటు

## నిర్ణీత గడువులోగా వీధి వ్యాపారుల ప్రాంగణం అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు

**ఖమ్మం, మే 17, ప్రభాతవార్త :** మౌలిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు ఆసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయలు అమ్మే షెడ్ లు, స్టాల్స్, చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరుగుతూ వ్యాపారులతో ముచ్చటిం చారు. మార్చి 12న కలెక్టర్, వీధి వ్యాపారాల ప్రాంగణం ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా కూరగాయల వ్యాపారులు తమకు సరిపడా షెడ్లు లేవని, కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని , లైటింగ్ విద్యుత్ స్వీచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని, వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను కలెక్టర్ దృష్టి తీసుకువచ్చారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసు కున్న కలెక్టర్ తక్షణమే స్పందించి, సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి యుద్ధప్రతి పాదన పనులు మొదలు పెట్టారు. వీధి వ్యాపార ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు మార్కెట్ మధ్య వరుసలో ఏర్పాటు చేస్తున్న రెండు షెడ్ లు, వర్షం నీరు పోయే విధానం, టాయిలెట్ నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నిర్ణీత గడువులోగా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడకుండా ప్లాన్ ప్రకారం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షి ంచాలని తెలిపారు. మార్కెట్ వ్యాపారులు, కొనుగోలుదారులకు సౌకర్యవం తంగా ఉండేలా కావాలసిన అభివృద్ధి పనులు చేపట్టామని, వీటిని సైతం త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేసి అందుబాటులోకి తీసు కొని రానున్నట్లు తెలిపారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే చెత్త, కూరగాయల వ్యర్థాలు ఉండకుండా జాగ్రత్తలు, నియమాలు తీసుకొని మార్కెట్ శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వీధి వ్యాపారుల ప్రాగణంలో దుర్వాసన రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి అంశాన్ని యంత్రాంగం మాత్రమే చేయాలని ఆశించకుండా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని అన్నారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ ఇఇ కృష్ణ లాల్, సంబందిత అధికారులు ఉన్నారు.



# తెలంగాణకు ముక్తేశ్వర స్వామి ఆశీస్సులు

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**కాళేశ్వరం, మే 17, ప్రభాతవార్త :** సరస్వతి పుష్కరాలు గోదావరి, ప్రాణహిత అలాగే సరస్వతి అంతర్వాహిని మూడు నదుల సంగమం 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చేటువంటి పుష్కరాలు కాళేశ్వరంలో అద్భుతంగా జరుగుతున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సరస్వతి పుష్కరాల్లో భాగంగా శనివారం ఉదయం సరస్వతి ఘాట్ లో సోదరుడు మల్లు ప్రసాద్ తో కలిసి పెద్దలకు పిండప్రదానం నిర్వహించారు. అనంతరం సరస్వతి పుష్కర ఘాట్ లో స్నానమాచరించి కాళేశ్వర శివాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిప్యూటీ సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, శాసన సభ్యులు మక్కన్ సింగ్, గండ్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు బాగా చేశారని తెలిపారు. ప్రతి రోజు లక్షలాది మంది భక్తులు వచ్చి ఈ పవిత్రమైన పుష్కర స్నానాల ను ఆచరిస్తూ, సరస్వతి అమ్మవారిని దర్శించుకుని కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆశీస్సులు పొందుతున్నారని తెలిపారు. 12 సంవత్సరాలకు వచ్చే పుష్కరాలకు లక్షలల్లో భక్తులు కాళేశ్వరం వచ్చి పవిత్రమైనటువంటి స్నానం చేస్తున్నారని అన్నారు. సరస్వతి, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న వారికి సర్వ విజయాలు సాధిస్తారనే నమ్మకంతో పాటు చేసిన తప్పులు, పొరపాట్లు, పాపాలన్నీ తొలగిపోతాయని, మంచి మనసు తో అమ్మవారిని కోరుకుంటే అన్ని సవ్యం గా, సక్రమంగా జరుగుతాయని నమ్మకం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి రోజు వచ్చి పుష్క రాల కార్యక్రమాన్ని ప్రారంభిం చారని తెలిపారు. మంథిని శాసన సభ్య లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షి స్తు న్నారని తెలిపారు. తాను రెండో రోజు సరస్వతి అమ్మవారిని దర్శనం చేసుకున్నా నని, అమ్మవారిని ముక్తీశ్వర స్వామిని కోరుకొన్నది ఒకటే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, నదులు సక్రమంగా పారుతూ పాడి పంటల తో తెలంగాణ ప్రభుత్వం విరాజిల్లాలని ఆర్థికంగా, రాజకీ యంగా, సామాజికంగా మన రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలని ఈ పవిత్ర పుష్కరాలు సందర్భంగా అమ్మవారిని కోరుకుంటు న్నానని తెలిపారు.

# మావోయిస్టుల కోటకు బీటలు..

## ములుగు జిల్లాలో 20 మంది మావోయిస్టులు అరెస్టు.

## ఎస్పీ సమక్షంలో 8 మంది మావోయిస్టు సభ్యుల లొంగుబాటు.

## భారీగా ఆయుధాలు స్వాధీనం.



**ములుగు జిల్లా క్రైమ్, ప్రభాత వార్త :** తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దులు కర్రెగుటలలో జరుగుతున్న క్యాబింగ్ తో మావోయిస్టులు ఆత్మరక్షణలో పడ్డారనీ తెలుస్తోంది. ఈ క్రమంలోములుగు జిల్లా పోలీసులు భారీగా మావోయిస్టులను అరెస్టు చేసి నిషేధిత సిపిఐ మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తలిగింది. చత్తీస్‌గఢ్ సరిహద్దుల సమీపంలో గల వెంకటాపురం, వాజేడు పోలీస్ స్టేషన్ పరిధుల్లో గల కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో భారీ ఆపరేషన్ నిర్వహించి మావోయిస్టులను అరెస్టు చేశారు. కన్నాయిగూడెం మండలం గుట్టల గంగారం గొత్తి కోయ గూడెంలో అరెస్ట్ అయిన మావోయిస్టుల సంఖ్యతో కలిపి మొత్తం 20 మంది కి చేరింది. ఈ ఆపరేషన్‌లో ఐఎన్ ఎస్ ఏ ఎస్, ఎస్ఎల్ఆర్ 303 వంటి ఆయుధాలు, గ్రెనేడ్లు, బుల్లెట్లు, కమ్యూనికేషన్ పరికరాలు, డిజిటల్ డేటా సామాగ్రినీ పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు అటవీప్రాంతంలో ఐఈడీలు అమర్చి ప్రజలను అడ్డుకునే ప్రయత్నాలు చేయడంపై పోలీసుల నిఘా పెంచి, సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులతో కలిసి నిర్వహించిన కూంబింగ్ ఆపరేషన్‌లో మావోయిస్టులు చిన్న చిన్న గ్రూపులుగా విడిపోయరనే సమాచారం ఆధారంగా మూడు విడతలుగా మావోయిస్టులను అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. అరెస్టులలో భాగంగా 16 మే న వెంకటాపురం వద్ద 6 మంది మావోయిస్టులు అరెస్ట్ కాగా 17 మే ఉదయం వాజేడు మురుమూరు అటవీ ప్రాంతంలో 7 మంది మావోయిస్టులు అరెస్ట్, 17 మే ఉదయం కన్నాయిగూడెం మండలం గుట్టల గంగారం గొత్తి కోయగూడెం గ్రామ సమీపంలో 7 మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు. 16వ తేదీ వెంకటాపురం పిఎస్ పరిధి పాలెం ప్రాజెక్టు వద్ద అరెస్ట్ అయిన 6గురి వివరములు...కుంజం. లక్క, మారిగల. సుమతి, మడకం. కోసి, పోడియం. జోగి, మడవి. సీమ, ముసాకి. రంజు..17వ తేదీ ఉదయం వాజేడు పిఎస్ పరిధి మురుమూరు వద్ద అరెస్టు అయిన ఏడుగురి నిషేధిత మావోయిస్టుల వివరములు...కట్టం భీం, సోడి ఉంగి, వంజం ఒకే, హేమల సుక్కి, కుంజం ఉంగా, మడకం మాసే, పూణెం భీమే...17వ తేదీ ఉదయం కన్నాయిగూడెం పిఎస్ పరిధి గుట్టల గంగారం గొత్తి కోయగూడెం గ్రామ సమీపంలో అరెస్ట్ అయిన నిషేధిత మావోయిస్టుల వివరములు...కట్టం జోగ, పూణెం భీమే, నుప గంగి, హేమల సన్నీ, ఊకె మాస, పోడియం లక్క, ఉండం సోమడు ఉన్నట్టు పోలీస్ వర్గాల పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. అరెస్ట్ అయిన మావోయిస్టులు 20 మందిలో డివిజన్ కమిటీ సభ్యుడు (డివిసి) 1, ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎం) 5, పార్టీ సభ్యులు (పిఎం)14 ఉన్నారు అని, వీరంతా గతంలో పలు తీవ్రమైన నేరాల్లో పాల్గొన్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా 2017 నుంచి 2024 వరకు జరిగిన పలు వురు పోలీసులపై అంబుష్ దాడులు, ఐఈడి పేలుళ్ళు, ఆయుధాల దోపిడీలు వంటి క్రిమినల్ ఘటనల్లో వీరి ప్రమేయం ఉన్నట్టు తెలిపారు. వీరి వద్దనుండి స్వాధీనం చేసుకున్న ఐఎన్ఎస్ఏఎస్ రైఫిళ్లు - 3, ఎస్ఎల్ఆర్ -4, 303 రైఫిల్ -1, ఇతర ఆయుధాలు - 4, గ్రెనేడ్లు - 2, లైవ్ బుల్లెట్లు - 180కి పైగా వాకీటాకీలు, రేడియోలు, పెన్ డ్రైవులు, మెమరీ కార్డులు, మావోయిస్టు భావజాలం సాహిత్యం, 58,155 నగదు స్వాధీనం చేసుకున్నారు. ములుగు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు నాయకులు, సభ్యులు ప్రభుత్వ సరెండర్ పాలసీని వినియోగించుకుని సమాజంలోకి వచ్చి శాంతియుత జీవితం గడపాలి అన్నారు. ప్రజలు మావోయిస్టులకు సహకరించకూడదని, సహాయం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. 8 మంది మావోయిస్టు సభ్యుల లొంగు బాటు....ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న 8 మంది సభ్యులు శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని సూపరింటెండెంట్ కార్యాలయంలో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ సమక్షంలో లొంగి పోయారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "పోరు కన్నా ఊరు మిన్న - మన ఊరికి తిరిగి రండి" అనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రభావితమై మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న 8 మంది సభ్యులు హింస మార్గాన్ని వీడి ప్రశాంత జీవితం వైపు అడుగులు వేశారు అని, వీరికి ప్రభుత్వం పునరావాసం, వైద్యం, ఆర్థిక సాయం వంటి సహాయాలు అందిస్తామని అన్నారు. లొంగిపోయిన వారిలో...మడకెం ఐతా !! ఉద్ధంసింగ్ - డివిజనల్ కమిటీ సభ్యుడు, తాము సన్నీ - పార్టీ సభ్యురాలు, కోవాసి దేవి !! సుమిత్ర - హెడ్ క్వార్టర్ కంపెనీ, ఓయం దేవి - పార్టీ సభ్యురాలు, సోడి ఐతే !! సంగీత - పార్టీ సభ్యురాలు, మడకెం కోసి - పార్టీ సభ్యురాలు, ముచ్చకి భామన్ - మిలీషియా సభ్యుడు, మడకెం ఐతే - పార్టీ సభ్యురాలు ఉన్నారు. వీరు మావోయిస్టు పార్టీ అగ్ర నేతల ఆదేశాల మేరకు చత్తీస్గడ్ రాష్ట్రంలో అనేక నేరపూరిత సంఘటనలలో పాల్గొన్నారు. పునరావాస పథకంలో భాగంగా వీరికి లొంగుబాటులో 24 గంటలలోపు రివార్డు నగదు పంపిణీ, వైద్య చికిత్స, పునరావాసానికి ప్రభుత్వ సహాయం, ఇతర అవసరాలకై శాశ్వత మార్గదర్శనం, లొంగుబాటు చేసిన మావోయిస్టు సభ్యులకు తక్షణ సహాయంగా రూ. 25,000 చొప్పున అందజేయనున్నట్లు తెలిపారు.

## ఆలయదాతకు.. ఘన సన్మానం..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంనకు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన చేతన్ అనే చిన్న వ్యాపారి పట్టణంలో హరేకృష్ణ ప్లైవుడ్ అండ్ హార్డ్‌వేర్ షాపు నిర్వహిస్తున్న వ్యాపారి 50వేల రూపాయల ఖర్చుతో ఆలయంలో స్వామి వారి ఆలయ గదులకు దేవుని పూజ సామాగ్రి భద్రపర్చుకునేందుకు, విలువైన వస్తువులు దాచిపెట్టేందుకు తన సొంత ఖర్చులతో కబోర్డు వర్క్ పూర్తి చేసారు. చాలా కాలంగా పట్టణంలోని పలు దేవాలయాలకు చేతన్ వస్తురూపేణ, ధన రూపేణ, అధ్యాత్మిక కార్యక్రమాలకు చేయుతనిస్తున్న వ్యాపారి చేతన్‌ను శనివారం వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు డింగరి హరికృష్ణమాచార్యులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి విజయలక్ష్మి మల్లయ్య, ఆలయ కమిటీ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్‌రావు, అల్లాడి వేణు, కాంట్రాక్టర్ మల్లయ్యల చేతులమీదుగా వ్యాపారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు హరికృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఈ రోజుల్లో నూతన ఆలయాల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టి పూర్తి చేస్తున్నారని, ఆలయాలలో దూప, దీప, నైవేద్యానికి అనేక ప్రాంతాలలో కొన్ని ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, ధార్మిక, అధ్యాత్మిక భావాలు కల్గిన భక్తులు ముందుకు వచ్చి ఆలయాల మనుగడకు చేయుతనివ్వాలని హరికృష్ణమాచార్యులు విజ్ఞప్తి చేసారు.



## జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణను ఘనంగా సన్మానించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ సిఐగా రెండు రోజుల క్రితం కొత్తగా వచ్చిన రామకృష్ణను శనివారం ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, తాజా మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సిఐ రామకృష్ణకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే తన ప్రథమ కర్తవ్యమని, అన్ని వర్గాల ప్రజలు ఫ్రెండ్లీ పోలీసుకు చేయుతనివ్వాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ప్రజల సహకారంలేనిదే శాంతి భద్రతల పరిరక్షణ అంత సలభతరం కాదన్నారు. పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రతి పౌరుడు యూనిఫాంలేని పోలీసేనని, అందరికి హక్కులతో పాటు బాధ్యతలు ఉంటాయని సిఐ రామకృష్ణ గుర్తు చేసారు. అందుకు స్పందింస్తూ దేశిని కోటి ప్రజల పక్షాన శాంతి భద్రతల విషయంలో పోలీసు స్టేషన్‌కు సంపూర్ణ సహకారం ఉంటుందని కోటి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారెపెల్లి భిక్షపతి, దేశిని సదానందం, ఎలగందూల శ్రీహరి, పిట్టల రమేష్, పొనగంటి సారంగం, కూతాడి రాజయ్య, జి మొగిలి, దిడ్డి రామ్మోహన్, రావికంటి రాజులు సిఐని సన్మానించిన వారిలో ఉన్నారు.



## సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపి ఈటల రాజేందర్ బేషరతుగా వ్యాఖ్యలను వెనెక్కి తీసుకోవాలి.. అంబాల రాజు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిపై మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను బేషరతుగా వ్యాఖ్యలను వెనెక్కి తీసుకోవాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబాల రాజు అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లో వర్షాకాలంలో హైద్రాబాద్ నగరం జలాశయంగా మారుతుందని, దీనికి కారణమైన అక్రమ కట్టడాలపై, నాలాలపై, అక్రమ ఇండ్లు నిర్మాణం చేసుకోవడం వలన చాలా మంది ప్రజలు వర్షాకాలంలో ఆ వరదనీటలో మృత్యువాత పడుతున్నారని హైద్రాబాద్ ప్రజలు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని హైడ్రా సంస్థను ఏర్పాటు చేసి అక్రమంగా నిర్మాణాలు చేసుకున్న ఇండ్లను తొలగించే ప్రక్రియను ప్రారంబించారన్నారు. దాన్ని జీర్ణించుకోలేక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి వస్తున్న పేరును తుంగలో తొక్కేందుకు మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రెండు పర్యాయాలు శాసనసభ్యులుగా రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసినప్పటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చూడకుండ ఆయన స్థాయిని తగ్గించే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. వెంటనే ఈటల రాజేందర్ భేషరతుగా సిఎం రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను వెనెక్కి తీసుకోవాలని రాజు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎగ్గటి సదానందం, ఉప్పుల సాంబశివరెడ్డి, మ్యాకమల్ల అశోక్, కాయిత లింగారెడ్డి, బండి కుమారస్వామి, సదానందం, ల్యాదల వెంకటేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## సైదాపూర్ ఎస్ఐ భార్గవ్ ను సస్పెండ్ చేయాలి

### -- టిపిసిసి ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

సైదాపూర్ మండలం గొల్లగూడెం గ్రామనికి చెందిన దళిత యువకుడు బత్తుల మహేందర్ ను చితకబాదిన సైదాపూర్ ట్రైనింగ్ ఎస్ఐ భార్గవ్ ను సస్పెండ్ చేయాలని టిపిసిసి ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సైదాపూర్ ట్రైనింగ్ ఎస్ఐ భార్గవ్ అమాయక దళితుడిని విపరీతంగా కొట్టడం జరిగిందని అన్నారు. బైక్ పై వెళుతుంటే డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తుండగా అప్పుడే మహేందర్ కు ఫోన్ వస్తే మాట్లాడుతుండగా నేను మాట్లాడుతుంటే నీవు ఫోన్ మాట్లాడతావారా అని చెంపలపై విపరీతంగా కొడుతుంటే అక్కడే ఉన్న కానిస్టేబుల్ ఆకాష్ రెడ్డి మా సార్ కు గౌరవం ఇవ్వవా రా అని మా సార్ ముందు ఫోన్ మాట్లాడతావా రా అంటూ లాటితో విపరీతంగా వీపుపై కొట్టాడని అన్నారు. అంతేకాక అసభ్యంగా దూషించాడని అన్నారు. బాధితుడిని మళ్లీ బెదిరించి జైలుకు పంపుతానని, తనదే తప్పని మహేందర్ తో ఒక లేఖ రాయించుకున్నాడని అన్నారు. పోలీసుల చేతిలో గాయపడ్డ మహేందర్ ను ప్రభుత్వ ఆసుపత్రిలో వారి తల్లిదండ్రులు చేర్పించి చికిత్స అనంతరం ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళగా బాధితుడి రెండు చెవుల కర్ణభేరీలు పగిలాయని, ఆపరేషన్ అవసరమని డాక్టర్లు చెప్పారని అన్నారు. వారి వద్ద డబ్బు లేకపోవడంతో ఇంటికి వచ్చారని అన్నారు. మహేందర్ గాయపరిచిన ఎస్ఐ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఈ ఘటనపై పోలీస్ ఉన్నత అధికారులతో విచారణ జరిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కదిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## బైక్ చెట్టును ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి

### - మరొకరికి తీవ్ర గాయాలు

ఇల్లందు అర్బన్, మే 17, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలం ,పరిధిలోని అశోక్ నగర్ సమీపంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకువస్తున్న మోటార్ సైకిల్ అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒక్కరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుడు మామిడిగుండాల గ్రామపంచాయతీ పరిధిలోని మేడికుంట గ్రామానికి చెందిన తెల్లం రామ్మూర్తి (30). వ్యవసాయ కూలీగా పనిచేస్తున్న రామ్మూర్తి తన స్నేహితుడు చింత రవితో (35) కలిసి మోటార్ సైకిల్ పై ఇల్లందు వైపు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. స్పష్టమైన కారణాలు తెలియనప్పటికీ, బైక్ వేగంగా నడపడం వల్ల అదుపు తప్పి చెట్టును ఢీకొట్టినట్టు తెలుస్తోంది. ప్రమాద సమయంలో రామ్మూర్తి తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన స్పాట్ లోనే ప్రాణాలు కోల్పోయారు. ఆయనతో ఉన్న చింత రవి తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఆయనను ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతానికి రవి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.ప్రమాద సమాచారం అందుకున్న ఇల్లందు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పూర్తి వివరాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## చెరువులో విష ప్రయోగం: భారీ సంఖ్యలో చేపలు మృతి

### -రెండున్నర టన్నుల చేపలు మృతి, రూ.లక్షలలో తీవ్ర నష్టం

నేలకొండపల్లి, మే 17 ప్రభాతవార్తః



ఆరెగూడెం గ్రామం లోని ప్రధాన చెరువులో గుర్తు తెలియని వ్యక్తులు విషం కలపడంతో భారీ సంఖ్యలో చేపలు మృత్యువాత పడి శనివారం చెరువులో నీటి పై తేలియాడుతూ కన్పించాయి. దాదాపు రెండున్నర టన్నుల వరకు చేపలు మృతి చెంది ఉంటాయని మత్స్యకారులు చెప్పారు. ఈ ఘటన పై స్దానిక మత స్య సహకార సంఘం సభ్యులు నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. చెరువు లోని చేపలు మృత్యువాత పడటం వలన మత్స్యకారులకు లక్షల రూపాయలలో తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెల్సింది. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా చేసిన చర్యగా గ్రామస్తులు భావిస్తున్నారు. పెద్ద సంఖ్యలో చేపలు మృతి చెందడంతో మత్స్య సహకార సంఘం సభ్యులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఈ ధారుణానికి పాల్పడిన దుండగుల పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



# 200 రోజులు ఉపాధి పనులు కల్పించాలి

**-ఉపాధి కార్మికులకు రోజు కూలి రూ.600 ఇవ్వాలి**

**-వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి**



సారపాక, ప్రభాతవార్త :

200 రోజులు ఉపాధి పనులు కల్పించాలని, ఉపాధి కూలీలకు రోజు కూలి రూ.600లు ఇవ్వాలని, అర్హులైన కూలీలందరకు ఆత్మీయ భరోసా రూ.12వేలు అందివ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బూర్గం పహాడ్ మండలంలో సారపాక గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి పని ప్రదేశాల పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఉపాధి కూలీల సభలలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కాదని చట్టమని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అమలు చేసుకోవాల్సిన బాధ్యత మన పైనే ఉన్నదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి నిధులు కోత పెడుతూ నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం ఎవరి దయాదాక్షణ్యాల వల్ల రాలేదని యూపీఏ ప్రభుత్వంపై ఆనాడు సిపిఎం వామపక్షాలు ఒత్తిడితో పాటు దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాట ఫలితంగా సాధించుకున్నదని అన్నారు. ఈ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆత్మీయ భరోసా రూ.12000లు అర్హులైన వ్యవసాయ కార్మికులందరికీ భూమి లేని కుటుంబాలకు అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మీయ భరోసా పేర్లు ప్రకటించినప్పటికీ నేటికీ అవి వారికి అందలేదని అన్నారు. రానున్న కాలంలో వ్యవసాయ కార్మికులు ఉపాధి కార్మికుల సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ ఉపాధి సభలలో 400 మంది కార్మికులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వంపై నిరసన

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయభాను, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి బీహార్ దర్భంగా లో రాహుల్ గాంధీ పర్యటనను అడ్డుకొని రాహుల్ గాంధీ పై కేసు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఎన్డీఏ ప్రభుత్వానికి నిరసనగా నరేంద్ర మోడీ, నితీష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ .. బీహార్ దర్భాంగాలో అంబేద్కర్ వసతిగృహంలో దళిత విద్యార్థులను కలవడానికి వెళ్తున్న రాహుల్ గాంధీని అడుగడుగునా అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆరోపించారు. ఎన్ని కేసులు పెట్టినా ప్రజల పక్షాన నిలబడే ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని, రాహుల్ గాంధీ పై పెట్టిన తప్పుడు కేసులను తక్షణమే కొట్టి వేయాలని డిమాండ్ చేశారు.

## ముదిమాణిక్యం భూసమస్యపై ఆర్డీవో విచారణ

**తహసీల్దార్ పై తప్పుడు ఆరోపణలు అంటూ ధ్వజం**

**బాధితుల భూరికార్డుల ఆనవాలు కార్యాలయంలో లేవు**



చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన బోయిని దేవేంద్ర, కొమురయ్య, గణేష్ లు తమ భూసమస్యపై కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి లో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా శనివారం రోజున విచారణ నిమిత్తం కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్వర్ తహసీల్దార్ కార్యాలయం చిగురుమామిడి కి వచ్చారు. గత పదిహేను సంవత్సరాలకు సంబందించిన ముదిమాణిక్యం గ్రామ భూరికార్డులు పరిశీలించిన అనంతరం ఈ సమస్యకు సంబందించిన బాధితులు, గ్రామస్తులతో ఆర్డీవో భేటీ అయ్యారు. 215 సర్వే నెంబర్ 0.28 గుంటలకు సంబంధించిన అసైన్డ్ భూమి వివరాలు, రికార్డులు తహసీల్దార్ కార్యాలయంలో లేవని, పట్టా ఎలా వచ్చిందనే రికార్డులు సైతం బాధితులు కూడా చూపించలేకపోయారని, సమీప రైతులు 215 సర్వే నెంబర్ లో 0.28గుంటలు వారికి ఎలా పట్టా అయిందని, ఇది వరకే భూమి కలిగి ఉన్న వారు ఏ విధంగా పేదవారు అవుతారో తెలపాలని, ఏ అర్హతతో భూపంపిణి చేశారో విచారణ చేయాలని, గ్రామం లోని ఏ పేదవారికి ఇవ్వని ప్రభుత్వ భూమిని వీరికి ఏ విధంగా ఇచ్చారో తెలిపాలని వచ్చిన ఫిర్యాదు ఆధారంగా మాత్రమే విచారణ చేసిన తహసీల్దార్ రమేష్ పై ఆధారం లేని ఆరోపణలు చేయడం సరికాదని, ఐదు లక్షలు అనే నిరాదారమైన ఆరోపణలో కూడా వాస్తవం లేదనే విషయాన్ని తాము గ్రహించామని ఇట్టి నివేదికను కలెక్టర్ గారికి రిపోర్ట్ చేస్తానని ఆర్డీవో మహేశ్వర్ విలేకరుల సమావేశం లో తెలిపారు. మొదట వీరికి పేదల భూపంపిణి కింద ఇచ్చిన భూమి అనర్హులని తేలడంతో అప్పటి రెవిన్యూ అధికారులు భూపంపిణీ పట్టా నిలిపివేసి సదరు వీఆర్వో ను అనర్హులను, అర్హులుగా ఎందుకు సిఫార్స్ చేశారో అని మందలించినట్టు తెలిసిందన్నారు. తరువాత భూరికార్డుల్లో వీరికి పట్టా ఎలా వచ్చిందనే ఆధారాలు, అసైన్మెంట్ రిజిస్టర్, ఇన్వార్డ్ రిజిస్టర్లో, నోట్ ఫైల్ కూడా ఇప్పటికి లేకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుందని ఆర్డీవో అంటున్నారు.

## హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయాలి

**-- బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలారెడ్డి**

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హిందూ ఏక్తాయాత్రను హిందువులంతా విజయవంతం చేయాలని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల నిర్మల రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. హిందువులంతా ఏకమై కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రకు తరలి రావాలని అన్నారు. హిందువులంతా సంఘటితం అయి హిందువుల శక్తి చాటాలని అన్నారు. హుజురాబాద్ పట్టణంలో ఈనెల 20వ తేదీన తిరంగా యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు, రైతులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు తరలి రావాలని, దేశభక్తి చాటే గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు టి. రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ రావుల వేణు, గంగిశెట్టి రాజు, అంకతి వాసు, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, సబ్బని రమేష్, సారయ్య, శశిధర్, వెంకటేష్, భాస్కర్, ఒడ్నాల విజయ్, ఒడ్నాల చంద్రిక, వెంకటేష్, ఆవుల సదయ్య, తాళ్లపల్లి దేవేంద్ర, కెక్కర్ల రేణుక, వినయ్, రజిత, యాల లీల, అపర్ణ, కొండాల్ రెడ్డి, చెత్తర్ సింగ్, వెంకటేశ్వర్లు, రాజేష్ కన్నా, సందీప్, తదితరులు పాల్గొన్నారు.




## నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ముఖ్య అర్చకుడు పొడిచేటి రామభద్రాచార్యులు శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## మంచినీటి సరఫరాలో కాల్వ పరిశుభ్రతకై చర్యలు చేపట్టండి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో అశోక్ నగర్ కాలనీ లో సరఫరా అవుతున్న మంచినీటిలో మురుగు వాసనతో కూడిన నీరు సరఫరా అవుతుందని, ఇది అనారోగ్యం కలిగించే అవకాశం ఉందని, కనుక సంబంధిత అధికారులు భగీరథ గ్రామపంచాయతీ వారు సమస్యను పరిశీలించి పరిష్కరించాలని ముఖ్యంగా పైపుల లీకేజీలు పరిష్కరించాలని కాలువల్లో ఉన్న మురుగు తొలగించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్,ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారికి శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు సాయి,శివ,పీవోడబ్ల్యూ నాయకులు కుమారి,షకీరా,శారద ,ఉమాదేవి,సత్యవతి ఇతరులు పాల్గొన్నారు.



# ఈ నెల 14న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**



కొత్తగూడెం లీగల్, మే 17 - ప్రభాతవార్త:

జూన్ 14 వ తారీఖున జరగనున్న జాతీయ లోక్అదాలత్ ను విజయవంతం చేయాలని శనివారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాలు లో పోలీస్ అధికారులతో, ఇన్సూరెన్స్ కంపెని న్యాయవాదుల తో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ అన్నారు. రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు మరియు ఇ పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతు లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు, బ్యాంకు కేసులు, టెలిఫోన్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. సాయి శ్రీ,స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, పీపీ పీవీడీ లక్ష్మీ, ఏ పీపీ లు, పోలీస్ అధికారులు, సీనియర్ న్యాయవాదులు గాదె రామచంద్ర రెడ్డి, ఎస్వి రామారావు, బాగం మాధవరావు, అంబటి రమేష్,వేముల మధుకర్, కోర్ట్ కానిస్టేబుల్స్, లెజెండ్ ఆఫీసర్లు అబ్దుల్ ఘని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎం కార్యాలయంలో ప్రపంచ రక్తపోటు దినోత్సవం

**- అధికారులు, ఉద్యోగులకు అవగాహన**



రుద్రంపూర్, మే 17 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును సింగరేణి మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు అధ్యక్షతన కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ఎం.పరశురాములు సమక్షంలో కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయ సిబ్బందికి హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ డాక్టర్ డి . లలితతో అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరు వారి వారి వ్యక్తిగత జీవితాలలో మంచి ఆరోగ్య అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు, అలాగే శారీరక శ్రమ అనగా వ్యాయామం తప్పనిసరిగా వారి వెసులుబాటును బట్టి ఉదయం, సాయంత్రం సమయాన్ని కేటాయించాలని తెలియజేశారు. డాక్టర్ డి.లలిత మాట్లాడుతూ... ఈ సంవత్సరం యొక్క ప్రపంచ రక్తపోటు దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం " మీ రక్తపోటును ఖచ్చితంగా కొలవండి, దానిని నియంత్రించండి, ఎక్కువ కాలం జీవించండి ", అని అనగా ప్రతి ఒక్కరు వారి రక్తపోటుకు సంబంధించిన వివరాలను కచ్చితంగా తెలుసుకొని ఉండాలని అన్నారు.రక్తపోటు అనేది దీర్ఘకాలంగా మన శరీరంలో సంభవించే మార్పు అని, రక్తపోటుకు గుండెకు ప్రత్యేక సంబంధం ఉంటుంది అని, గుండెకు సంబంధించిన ప్రమాదాల కారకాలలో రక్తపోటు ప్రధానమైనదని, ఇది అత్యంత సాధారణమైన హృదయ సంబంధిత రోగాలను కలగజేస్తుందని, రక్తపోటు పెరిగితే గుండె, మెదడు, కిడ్నీలు మొదలైనవి చెడిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలామంది రక్తపోటుతో బాధపడుతున్నారని, వారికి రక్తపోటు పై అవగాహన సరిగా లేనందున దానిని అరికట్టుకొనుటలో విఫలమై ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ఎస్ఓటు జిఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, ఇంచార్జ్ పర్చేస్ బి. మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, జి. సంఘమిత్ర, ఐటీ మేనేజర్ కే. శేషశ్రీ, మెడికల్ సూపరిడెంట్ డాక్టర్ ఎం.పరశురాములు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి.లలిత, జిఎం ఆఫీస్ సిబ్బంది, మెడికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర

చుంచుపల్లి, మే 17 - ప్రభాతవార్త:




మండల పరిధిలోని చుంచుపల్లి తండా లో పెద్దమ్మ తల్లి జాతర ను శనివారం ఘనంగా నిర్వహించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతర సందర్భంగా అక్కడ పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా అడవి నుండి పెద్దగుట్ట నుండి సర్వల్ కర్రలను తీసుకొస్తారు. ఈ కర్రలు తేవడానికి రెండు రోజులుగా కమిటీ సభ్యులు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తారు. సాయంత్రము ఈ సర్వేలను తీసుకువచ్చి గుడి చుట్టూ మూడు ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈ ఊరేగింపులో అనేకమంది యువకులు గ్రామస్తులు భారీగా పాల్గొంటారు. ఈ జాతరలు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపు అనంతరం ఆ కర్రలను కనులను నరికి మొక్కలు చేసి ఆదివారం ఉదయం తెల్లారి జామున. హోమ గుండము నిర్మిస్తారు. అమ్మవారికి మేకపోతులు కోళ్లను బలిస్తారు.

# కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటుకు కృషి చేస్తా..:

**- ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**

కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:




హైదరాబాద్ తర్వాత.. రెండో అతిపెద్ద పారిశ్రామిక కేంద్రమైన కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటు కోసం కేంద్రస్థాయిలో కృషి చేస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. గతంలో కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని పలుమార్లు కలిశామని, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా.. నుంచి కేంద్ర ప్రత్యేక బృందం కూడా వచ్చి సర్వే చేసిందని గుర్తు చేశారు. ఇక్కడి కలెక్టర్.. కేంద్రానికి ఓ రిపోర్ట్ కూడా ఇవ్వబోతున్నారని అన్నారు. అలాగే.. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన ముగ్గురు మంత్రులు ఉన్నారని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అభివృద్ధికి వారు రాష్ట్రంలో మిగతా జిల్లాలన్నింటీ కంటే ఎక్కువ నిధులు ఇక్కడికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని వివరించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం

కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:



ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తనిఖీ చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన నిర్వాహకులతో మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో సుమారు 18.17 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పాల్వంచ మండలంలో ఐ డి ఓ సి కార్యాలయం, పాండురంగాపురం మరియు శ్రీనివాస్ నగర్ కాలనీ యందు నూతనంగా నిర్మించనున్న 33/11 కే. వి ల మూడు విద్యుత్ ఉపకేంద్రములు, కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న సూపరిటెంటింగ్ మరియు డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయం, జిల్లా స్టోర్ కార్యాలయం మరియు విద్యుత్ నియంత్రికల మరమ్మత్తుల కేంద్రములకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, ఎన్ పి డి సి ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, సింగరేణి సిఎండి బలరాం, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ అడ్మిషన్స్ బ్రోచర్ ఆవిష్కరణ



కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:

మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ అడ్మిషన్స్ బ్రోచర్ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయంలో పోస్టర్ను ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా అడ్మిషన్స్ అన్ని సక్రమంగా ఫిల్ చేయాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని స్కూళ్లలో ఉన్నటువంటి సమస్యలను నా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే మీ సమస్యలను పరిష్కరించుటకు ప్రత్యేకమైన ప్రణాళికను తయారుచేసి మీ సమస్యలు పరిష్కరించగలరని విద్యార్థుల యొక్క విద్య గురించి టీచర్స్ అందరు కూడా శక్తి వంచన లేకుండా కష్టపడి విద్యార్థుల యొక్క భవిష్యత్తుని తీర్చిదిద్దాలని తీర్చిదిద్దాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీమతి విద్యా చందన అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, సిపిఓ, ఆర్ ఎల్ సి జిల్లాలో ఉన్నటువంటి అందరు పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్సు మరియు ప్రైవేట్ బిల్డింగ్ ఓనర్స్ హాజరైనారు.

# పాల్వంచలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని మంజూరు చేయించండి..

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**- ఆర్థిక, విద్యుత్ శాఖా మంత్రి భట్టి కి కాంగ్రెస్ వినతి**

పాల్వంచ, మే 17 – ప్రభాతవార్త:





విద్యుత్ కేంద్రం నెలకొల్పడానికి అన్నీ వనరులు ఉన్న పాల్వంచ పట్టణంలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని మంజూరు చేయించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, దీదిలీశీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖాల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను కోరారు. శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి పాల్వంచ పర్యటనకు వచ్చిన మల్లు భట్టి విక్రమార్క ను పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా కొత్వాల మాట్లాడుతూ గత 60 సం"రాలుగా రీగిశీళీ ధర్మల్ పవర్ స్టేషన్ తి, తీ, ది యూనిట్లుగా కొనసాగేయని, కేంద్ర పర్యావరణ శాఖ తి యూనిట్ ను కూల్చివేశారన్నారు. అట్టి యూనిట్ ను వేరే ప్రాంతానికి మంజూరు చేయటం జరిగిందన్నారు. పాల్వంచలో తిరిగి యూనిట్ ను నెలకొల్పటానికి నీరు, బొగ్గు, స్థలం వంటి వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. తక్కువ రవాణా సౌకర్యం ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. వేరే ప్రాంతానికి కర్మాగారం పంపటం వలన వేలాది మందికి ఉపాది అవకాశాలు కోల్పోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి అయినా విద్యుత్ కేంద్రం పాల్వంచలో నెలకొల్పుతారనే ఆశతో యువత వుందనీ, పాల్వంచలో 800 మెగా వాట్ల విద్యుత్ కేంద్రాన్ని నెలకొలిపి, ప్రాంత ప్రజలను ఆదుకోవాలని కొత్వాల అన్నారు. మంత్రులు భట్టి, తుమ్మల, ఎంపీ రామసహాయంలకు స్వాగతం పలికిన నేతలు పాల్వంచ పర్యటనకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు, వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్, ఛీశి రోహిత్ రాజు లకు కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కర్ రావు, కనగాల నారాయణ, సాదంరామకృష్ణ, వై. వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటా చారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, కాపా శ్రీను, పులి సత్యనారాయణ, మాలోత్ కోఠి నాయక్, ఉండేటి ధనయ్య, గి. రమేష్, చింతా నాగరాజు, వాసుమల్ల సుందర్ రావు, గంగిరెడ్డి భువన్ సుందర్ రెడ్డి, ళీరీ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, ళీరీ భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కడ అన్ని వనరులు ఉన్నాయి... అభివృద్ధికి సహకరించండి

**- పాల్వంచ కేంద్రంగా 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాని ఏర్పాటు చేయండి**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

పాల్వంచ, మే 17 – ప్రభాతవార్త:





ఇది గిరిజన జిల్లా, ఇక్కడ అన్ని రకాల వనరులు ఉన్నాయి, ప్రభుత్వ పెద్దలు దృష్టి సారించి అభివృద్ధికి సహకరించాలని శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా ఐడిఓసిలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ ఏ మాట్లాడారు. గిరిజన జిల్లా కొత్తగూడెంలో నదీ జలాలలో పాటు, బొగ్గగనులు, ఇతర వనరులు పుష్కలంగా ఉన్నాయని, వీటిని ఆధారంగా చేసుకుని జిల్లా సమగ్రాభివృద్ధికి సహకరించాలన్నారు. గోదావరి నదీ జలాలను మళ్లించేందుకు చేపట్టిన సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని ప్రతీ ఎకరాకు నీరదించాలని కోరారు. కొత్తగూడెం కేంద్రంలో 800 మెగా వాట్ల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఎన్ఎండిసికి ఉత్పత్తి ఆగి చివరి దశకు చేరుకుందని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి దాని పునర్జీవానికి సహకారం అందించాలని, ఎన్ఎండిసికి చెందిన 500 ఎకరాల భూమి ఉందని, ఉత్పత్తి ప్రారంభించాలని అన్నారు. దీనితో మరింత అభివృద్ధిచేసేందుకు వీలుంటుందన్నారు. పాండురంగాపురం నుండి భద్రాచలం వరకు రైలు మార్గాన్ని పొడిగించాలని, తద్వారా రామాలయానికి వచ్చే భక్తులకు ప్రయాణ సదుపాయం ఏర్పడుతుందని, బిపిఎల్, కేటిపిఎస్, ఎన్ఎండిసి వంటి సంస్థల ఉన్నందున వారి ప్రయాణాలు కూడా సులభతరం అవుతాయని చెప్పారు. నిర్మించతలపెట్టిన ఎయిర్ పోర్టుకు సాంకేతిక సమస్య తలెత్తిందని, రన్ వే దిశమార్చి నిర్మిస్తే ఇక్కడ విమానాశ్రయం ఏర్పడుతుందని, దీని ద్వారా జిల్లా మరింత పారిశ్రామికాభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. పాల్వంచకు చెందిన సర్వే నెంబర్లు 999,888 సమస్య పరిష్కరించాలని, అభివృద్ధికి అవి ఆటంకంగా మారాయని, తద్వారా రిజిష్టేన్లు అవుతాయని, కొనేందుకు అమ్మెందుకు ఇబ్బంది ఉండదని, ప్రజలు సువులుగా కొనుగోలు చేసుకుంటారని చెప్పారు. ఆర్టిజెన్సీ, కాంట్రాక్ట్ కార్మికులు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాన్నారు. దీంతో స్పందించిన భట్టి 15 రోజుల్లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్రి కేంద్రానికి సంబంధించి ఫీజిబులిటీ రిపోర్టుకు పంపామని మళ్లీ 15 రోజుల్లో వచ్చి ఇక్కడి ప్రజలకు శుభవార్త చెబుతామని బదులిచ్చారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను కూనంనేని సమక్షంలో పలువురు భట్టికి అందజేశారు.

## విద్యుత్ సంస్థలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

పాల్వంచ టౌన్, మే 17 – ప్రభాతవార్త:





సుధీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సంస్థ సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కోరారు. ఎలంగాణ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈపీఎఫ్ టూ జీపీఎఫ్ 1999–2004 వరకు అన్ని శాఖల్లో ఏ విధంగా అమలు పరిచారో అదే విధంగా విద్యుత్ శాఖలో కూడా అమలు పరిచే విధంగా చూడాలని చెప్పారు. కేటీపీఎస్ పాత పాలనంట్ ప్రదేశంలో 800 మెగావాట్ల కొత్త ప్లాంట్ నిర్మాణం

## మండల పాస్టర్స్ నూతన కమిటీ ఎన్నిక

చుంచుపల్లి, మే 17 – ప్రభాతవార్త:



చుంచుపల్లి మండలంలో ఉన్న చర్చిలన్నింటికి కలిపి పాస్టర్స్ నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగింది. మండల ప్రసిడెంట్ గా పాస్టర్ థామస్, వైస్ ప్రసిడెంట్‌గా పాస్టర్ రవి విక్టర్ పాల్, సెక్రటరీగా పాస్టర్ ప్రశాంత్ దాస్ బెనర్జి, జాయింట్ సెక్రటరీ గా పాస్టర్ ఇమ్మానుయేల్, ట్రేసరార్ గా పాస్టర్ యోహాను, ఆర్గనైగింగ్ సెక్రటరీ.... పాస్టర్ యాదాల శామ్యూల్, జాయింట్ ట్రసరార్ పాస్టర్ డేవిడ్ పాల్ లను ఎన్నుకోవటం జరిగింది. యేసు రత్నం, రాజు శర్మ పాల్గొన్నారు.





## జిల్లా అభివృద్ధికి సహకరించాలి...

**- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం, మే 17 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జిల్లాలో విద్యుత్ ఉప కేంద్రాలు, కార్యాలయాల శంకుస్థాపన మరియు హై లెవెల్ బ్రిడ్జిల ప్రారంభోత్సవ శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క మల్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ. జిల్లాను అభివృద్ధి పదంలో నిలిపేందుకుగాను ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కొత్తగూడెం జిల్లా అన్ని వనరులు పుష్కలంగా ఉన్నాయని జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు గాను పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసి ఉన్నదని వాటిని ఉప ముఖ్యమంత్రి కి వివరించారు. జిల్లాలో అటవీ భూమి అధికంగా ఉందని, పర్యాటకంగా అభివృద్ధిపరిచేందుకుగాను జిల్లాలో జూ పార్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో పాస్ పోర్ట్ ఆఫీస్, ముర్రేడు వాగు రిటర్నింగ్ వాళ్ల నిర్మాణం, కొత్తగూడెంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద క్రీడా మైదానం జిల్లాలో 25 ఎకరాలలో ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉన్నటువంటి పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని , కేటీపీఎస్ లో ఉన్నటువంటి 24 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులైజేషన్ చేయాలని మిగతా కార్మికులకు ఐడి కార్డులు అందజేయాలని ఆయన కోరారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ప్రజలకు పలు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తుందని, వాటితోపాటు జిల్లా అభివృద్ధికి అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు.

## అజంతా మండల సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులుగా కన్నమాల ఉషశ్రీ**

కామేపల్లి, మే 17 ప్రభాతవార్త :

అజంతా మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని శనివారం కామేపల్లి మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అధ్యక్షు రాలుగా కామేపల్లి కి చెందిన కన్నమాల ఉషశ్రీ, కార్యదర్శిగా ఆర్కేపురం కు చెందిన భూక్య ప్రియాంక, కోశాధికారిగా మద్దుల పల్లికి చెందిన ఈసం శ్రావణి ఎన్నికయ్యా రు. ఎన్నికల పరిశీలకులుగా ఖమ్మం డి ఆర్ డి ఏ డిపిఎం ఫైనాన్స్ ప్రభాకర్, ఐబీ ఏపీఎం రాజేష్ వ్యవహరించారు. ఈ కార్య క్రమంలో ఏపీఎం కే. శ్యామ్ కుమార్, సీసీ లు కటికోల వీరభద్రం, పెరుగు మల్లయ్య, ఇనపనూరి ప్రసాద్, పి. శ్రనివాసరావు, వై. సరోజినీ, అకౌంటెంట్ కౌసల్య, సిబ్బంది సమాఖ్య ప్రతినిధులు, సభ్యులు పాల్గొ న్నారు. అనంతరం ఇప్పటివరకు అజంతా మండల సమాఖ్య అధ్యక్షురాలుగా పని చేసిన నూకల కుమారి, కోశాధికారి రాఘవమ్మ తదితరులను శాలువా కప్పి ఘనంగా సత్కరించి వారి సేవలను ప్రశంసించడం జరిగింది.



## రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలి

**-- తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము**

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలను అందుబాటులో ఉంచాలని తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ రాము అన్నారు. శనివారం జమ్మికుంటలో విలేకరులతో మాట్లాడుతూ ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో, రాష్ట్రంలోనూ వానలు ముందుగానే కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేసిన సూచనలను ఆసరాగా చేసుకుని రాష్ట్రంలో నకిలీ కంపెనీలు డబ్బు సంపాదన ధ్యేయంగా కల్తీ విత్తనాలు తయారు చేస్తూ రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. కల్తీ విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వికారాబాద్ జిల్లా కొండగల్ మండలం అంగడి రాయచూర్ లో శుక్రవారం సుమారు 40 లక్షల విలువైన 20 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని అన్నారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా వ్యవసాయశాఖ, పోలీస్, టాస్క్ ఫోర్స్, అధికారులు దాడులు నిర్వహించాలని, రైతులకు నష్టం కలిగించే నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రయ విక్రయాలు చేసే వ్యాపారుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లాల వారీగా వానకాలం సాగు విస్తీర్ణానికి రైతులకు సరిపడ నాణ్యమైన పత్తి విత్తనాలు, ఎరువులు, అందుబాటులో ఉంచాలని ప్రభుత్వానికి తెలంగాణ పత్తి రైతుల సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు.

## వైభవంగా హనుమాన్ శోభ యాత్ర

*వీణవంక, ప్రభాత వార్త:*

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం వీణవంక మండలం



కోర్కల్ గ్రామంలో హనుమాన్ శోభ యాత్ర వైభవంగా జరిగింది. హనుమాన్ భక్తులు హన్మంతుడి, శ్రీరాముడి చిత్రపటాలను ట్రాక్టర్ పై అమర్చి గ్రామ పుర వీధుల గుండా శోభ యాత్ర నిర్వహించగా గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలాధారులతో పాటు హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## బాల ఆంజనేయ స్వామి భక్త మండలి ఆధ్వర్యంలో పాదయాత్ర

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

పహాల్గం దాడిలో మృతి చెందిన భారత పౌరుల, సైనికుల ఆత్మ శాంతించాలని బాలాంజనేయ స్వామి భక్త మండలి ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. జమ్మికుంట పట్టణానికి చెందిన బాలాంజనేయ స్వామి భక్తి మండలి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణం నుండి అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం వరకు ఆంజనేయస్వామి మాలాధారణ వేసుకున్న స్వాములు పహాల్గం దాడిలో మృతి చెందిన భారత పౌరుల ఆత్మ శాంతి కొరకు పాదయాత్ర నిర్వహించారు. ఉదయం పట్టణంలోని గాంధీ చౌరస్తా మీదుగా ఇల్లందకుంట మండల కేంద్రానికి సుమారు 6 కిలోమీటర్లు హనుమాన్ భక్తులు పాదయాత్ర చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారత పౌరులను అన్యాయంగా చంపిన ముష్కరులను ఆ భగవంతుడు శిక్షించాలని, అలాగే ఎలాంటి తప్పు చేయకుండా వారి చేతిలో మృతి చెందిన భారత పౌరుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు వందమంది ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.

## కంకర తేలిన రహదారి మార్గం బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టరా?

**కారేపల్లి మే 17 ప్రభాతవార్త :**



గిరిజన గ్రామాలకు అందుబాటులో ఉండే విధంగా 17సంవత్సరాల క్రితం గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా లక్షలాది రూపాయల వ్యయంతో మెటల్ రహదారి మార్గం పూర్తి చేశారు. ప్రస్తుతం రహదారి మార్గం కంకర తేలి అద్వాన్నంగా మారడంతో వాహనదారులు రైతులు నానా ఇబ్బందులు పడుతున్న ఎవరూ పట్టించుకోవటం లేదు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రమైన కారేపల్లి బీసీ కాలనీ నుండిబస్వాపురం వరకు నాలుగు కిలోమీటర్ల లింకు రహదారి మార్గం కలదు. ఈ మార్గం ద్వారా తక్కువ సమయంలో గిరిజన గ్రామాలకు వెళ్లేందుకు వీలుగా ఐటీడీఏ సహకారంతో రహదారి ఏర్పాటు చేశారు. ఈ ప్రాంత రైతులు చిరు వ్యాపారులు ప్రతినిత్యం రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారు. రహదారి మార్గం పూర్తిగా కంకర లేచిపోయి ప్రయాణించటానికి వీలు లేకుండా పోయింది. ఈ విషయమై పలుమార్లు స్థానిక రైతులు గ్రామస్తులు అధికారులకు ప్రజా ప్రతినిధులకు పలుమార్లు విజ్ఞాపన పత్రాలు అందజేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ విషయమై మాజీ ఎంపీపీ బానోతు దేవల నాయక్ మాట్లాడుతూ గిరిజన గ్రామాలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 2008వ సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద రహదారి నిర్మాణం పూర్తి చేశామన్నారు. ఐటీడీఏ అధికారులు జోక్యం చేసుకొని ఈ మార్గానికి మరమ్మతులు చేపట్టడంతో పాటు బీటీ నిర్మాణం పూర్తయ్యేలా నిధులు కేటాయించాలని కోరారు

## 31 పశువైద్యశాలలకు రూ.83 లక్షలు మంజూరు

**మధిర మే 17 ప్రభాతవార్త :**

మధిర నియోజకవర్గంలో 31 పశువైద్యశాలల మరమ్మతులకు గాను రూ.82.50 లక్షల నిధులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారు. మధిర నియోజకవర్గంలో ప్రతిపాదిక ఇందిరమ్మ డైరీ త్వరలోనే ప్రారంభం కానున్న నేపథ్యంలో, గ్రామీణ ప్రాంతంలో పశువైద్యశాలలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన మేరకు నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో ఉన్న పశువైద్యశాలల కు తక్షణం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేసినట్లు సమాచారం.

## అకాల వర్షాల వల్ల తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**-- తెలంగాణ రైతాంగ సమితి సెక్రటరి**

*వీణవంక, ప్రభాత వార్త:*

హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొత్తూరి ఇంద్ర సేనా డిమాండ్ చేశాడు. శనివారం ఆయన పత్రిక విలేకరులకు పంపిన నోట్ లో రబీ సీజన్ లో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను కోసి కొనుగోలు కేంద్రాలకు తరలించగా ప్రభుత్వం పేరుకు మాత్రమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసి తాలు, తేమ తదితర కారణాలతో కొర్రి పెట్టి వరి పంట కొనడం లేదని, మరో వైపు పంట చివరి దశలో చివరి ఆయకట్టుకు నీరు రాక వేసిన పంటలు ఎండిపోయి, మిగిలిన పంటలను కొనుగోలు కేంద్రాలకు తరలించగా, ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడంతో అకాల వర్షాల కు ధాన్యం తడిసి నష్టాల పాలయ్యారన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని కనీస మద్దతు ధర కు కాకుండా దళారులు అతి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేసే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఇంద్ర సేనా డిమాండ్ చేశారు.




## పార్టీ బలోపేతం దిశగా కమిటీల కూర్పు

**- పట్టణ అధ్యక్షునిగా మల్లాది హనుమంతరావు**

**మధిర మే 17 ప్రభాతవార్త :**



క్షేత్రస్థాయిలో నుండి పార్టీని బలోపేతం చేసే దిశగా నూతన కమిటీల కూర్పు చేపట్టడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మధిర అసెంబ్లీ పరిశీలకుడు గుత్తా సీతయ్య అన్నారు. శనివారం మధిర పట్టణంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ ప్రత్యేక సమావేశంలో పట్టణ నూతన కమిటీని ప్రకటించారు. మధిర మున్సిపల్ కమిటీ అధ్యక్షునిగా మల్లాది హనుమంతరావు, అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా మేడా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సట్టు వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు వాసిరెడ్డి గుత్త సీతయ్య మాట్లాడుతూ, తెలంగాణలో తెలుగుదేశం పార్టీ కి పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా పార్టీ అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. దీనిలో భాగంగా ప్రతి నియోజకవర్గ పరిధిలో మండలాలు గ్రామస్థాయి మున్సిపాలిటీలలో వార్డుల వారీగా నూతన కమిటీ లను నియమించడం జరుగుతుందని తెలిపారు. నాయకులు కార్యకర్తలు త్వరలో రానున్న మున్సిపాలిటీ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని అలాగే తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈనెల 27,28,29 తేదీలలో కడపలో జరుగు మహానాడు కార్య క్రమములలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని తీర్మానించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర బాబు రాష్ట్ర ఐటీడీపి మాజీ ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్ కుమార్ మధిర రూరల్ మండల టీడీపీ బాధ్యులు మార్నీడుపుల్లారావు జిల్లా టీడీపీ మాజీ ఉపాధ్యక్షులు వంగాలరామకోటి రాష్ట్ర తెలుగుమహిళా నాయకురాలు మేడెల్లిరాణి, కోనేరు రాణి అంగడాలపార్వతి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మోటమర్రి సబ్ స్టేషన్ పరిదిలో మూడు రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బోనకల్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మోటమర్రి సబ్ స్టేషన్ నందు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగును ది 18,19,20( ఆది,సోమ,మంగళ) వారంలో సబ్స్టేషన్ లో ఆటోమేషన్,మరియు మెయింటెనెన్స్,మరమ్మత్తుల నిర్వహణ ఉన్నందువల్లన. ఆళ్లపాడు, గోవిందపురం(ఎ) రాయన్నపేట, మోటమర్రి. పై తెలుపబడిన గ్రామలకు ఉదయం 07:00 గం"ల నుండి ఉదయం 10:00 గం"ల వరకు మరియు సాయంత్రం 04:00 గం"ల నుండి 06:00 గం"ల వరకు వరసుగా మూడు రోజులు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించలని.వైరా విద్యుత్ శాఖ ఏడిఈ. కిరణ్ తెలియజేశారు.



# జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని రకాల రవాణా వ్యవస్థలు అవసరం..

- నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా...
- గిరిజన జిల్లాను అభివృద్ధిలో నవ కాంతులతో ముందుకు తీసుకువెళ్తాం..
- గోదావరి నదిపై నావిగేషన్ అధ్యయనం చేపట్టాలి...
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**కొత్తగూడెం, మే 17 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి రోడ్డు, రైల్వే, ఎయిర్ మరియు జల రవాణా వ్యవస్థలు అవసరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పలు విద్యుత్ ఉప కేంద్రాలు మరియు కార్యాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గిరిజన ప్రాంతం మరియు దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామాలయం అభివృద్ధికి రామాలయం చుట్టూ జాతీయ రహదారులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం నుండి కౌతాలంపూర్, కొత్తగూడెం నుండి హైదరాబాద్ వయా ఇల్లందు రహదారుల నిర్మాణం జరుగుతుందని అలాగే పోలవరం, సమ్మక్క సారక్క, అన్నారం, సుందెల్ల మరియు కాలేశ్వరం రిజర్వాయర్లు పూర్తి అయినవి కాబట్టి నావిగేషన్ అధ్యాయనం చేపట్టి జల రవాణా కు ప్రణాళికలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు ని కోరారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ కోసం గతంలో సూచించిన స్థలం ఎయిర్పోర్ట్ ఆఫ్ ఇండియా కొన్ని కారణాల వలన అనుమతులు లభించలేదని, ఎయిర్పోర్ట్ నిర్మాణం కొరకు త్వరలోనే మళ్లీ అధ్యయనం చేపడతామని తెలిపారు. గిరిజన జిల్లా అయినటువంటి జిల్లాలో నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా లో అభివృద్ధి ఆగకుండా మారిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రజలకి ఏది అవసరమో వాటిని అందించడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని మంత్రి తెలిపారు.

సీతారామ ప్రాజెక్ట్ సంబంధించి అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యులు తమ పరిధిలో కెనాల్ నిర్మాణానికి భూమి సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్థికపరమైన కష్టాలు ఉన్నప్పటికీ భవిష్యత్తులో ఆదాయాన్ని పెంచుకొని ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తూ ఈ గిరిజన జిల్లాను నవ కాంతులతో మెరిసే విధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లడమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని రైతులు, రైతు కూలీలు, కార్మికులు మరియు ఉద్యోగులు వారి అభివృద్ధికి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్కు ఎటువంటి లోటు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గానికి మూడు నుంచి 6 విద్యుత్ ఉప కేంద్రాలు నిర్మించడమే లక్ష్యంగా ఈరోజు జిల్లాలో ఈ శంకుస్థాపనలు చేపట్టమని మంత్రి తెలిపారు. పామాయిల్ తోటలకు లోవొల్టేజీ సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అడవి స్థానంలో ఆయిల్ ఫామ్ సాగు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో గిరిజనులు పోడు భూమిలో ఎక్కడైతే నీటి సౌకర్యం లేదో అక్కడ వెదురు పెంపకం ద్వారా ఆదాయం గడించి గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారని అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపడుతూ కలెక్టర్ సారధ్యంలో రైతులు అభివృద్ధి చెందుతున్నారు అన్నారు. ఒక మాట చెప్పగానే దానిపై అధ్యయనం చేసి, పరిశీలించి దానికి కావలసిన అన్ని ప్రణాళికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి అనుమతులు తీసుకుంటున్న డైనమిక్ కలెక్టర్ ఉండటం ఈ గిరిజన ప్రాంతం అదృష్టం అని మంత్రి కొనియాడారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొరకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదించిన వెంటనే ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని ప్రపంచవ్యాప్తంగా మన జిల్లా విద్యార్థులు రాణిస్తారని మంత్రి ఆకాంక్షించారు. త్వరలోనే ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.





## చినుకు పడితే చిత్తడే......

### మట్టి రోడ్డు కాదు..... సీసీ రోడ్డే.....

- పారిశుద్ధ్యాన్ని పట్టించుకోని పంచాయతీ అధికారులు



**చంద్రుగొండ ప్రభాతవార్త :**

చంద్రుగొండ మండలంలోని ఒకటి రెండు గ్రామపంచాయతీలు మినహా . మిగిలి నఅన్ని గ్రామపంచాయతీలలో పారిశుద్ధంపై పంచాయతీ అధికారులు పట్టించుకోవటం లేదు అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామపంచాయతీలలో నిధులు కొరతా వంకతో వారానికి ఒక్కసారి కూడా గ్రామాల్లో పంచాయతీ చెత్త సేకరించి ట్రాక్టర్లు రావట్లేదని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన చెత్తకుండీలలో చెత్త పేరుకుపై దుర్వాసన వెదజల్లుతుంది అని ప్రభాతవార్త దృష్టికి తీసుకురావడం జరిగింది. దీంతో చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామపంచాయతీలో పరిశీలించగా నిండిన చెత్త కుండీలు దర్శనం ఇస్తున్నాయి దీనికి తోడు కొన్ని రోడ్ల వెంట పెంట కుప్పలు వేయడంతో మరి అద్వానంగా తయారై ఆ రోడ్డు వెంట వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా కొన్ని రోడ్లల లో నైతే చిన్న వర్షం పడిన నీరు నిలిచి నడిచే అందుకు వీలు లేకుండా ఉంటున్న. పంచాయతీ అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శలు వస్తున్నాయి . చూడడానికి సిసి రోడ్డు అయినా మట్టి రోడ్డు కంటే బురదమయంగా మరి చాలా ఇబ్బందికరంగా ఉంది తమ ఇండ్ల ముందు దోమలు సైరవివాహారం చేస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అన్నారు ఉన్నత అధికారులు స్పందించి గ్రామాల్లో రోడ్ల వెంట చెత్త కుండీలలో ఉన్న చెత్తను తొలగించి రోడ్లపై నీరు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరినారు



## వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి...

- రోజుకు 2.2 లక్షల టన్నులబొగ్గు ఉత్పత్తి... 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి.
- సమీక్ష సమావేశంలో ఛైర్మన్ ఎండీ ఎన్. బలరామ్.



**కొత్తగూడెం, మే 17 – ప్రభాతవార్త:**

వర్షాకాలం సమీపిస్తూన్న నేపథ్యంలో సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా కుంటుపడకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లను కోరారు. శనివారం (17వ తేదీ) ఆయన కొత్తగూడెం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లతో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ క్వారీలలో నీరు నిలిచి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల ముందస్తుగా సంపులలోని నీటిని తొలగించడం కోసం తగినన్ని మోటారు పంపులను సమకూర్చుకొని సంసిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గనులవారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. రోజుకు కనీసం 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎం. డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ మరియు పా శ్రీ కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ శ్రీ ఎస్ డి. ఎం సుభాని, డైరెక్టర్ సి పి పి శ్రీ మనోహర్ , జి.ఎం మార్కెటింగ్ శ్రీ ఎన్. వి రాజశేఖర్ రావు లతో పాటు అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగిన జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్..

**రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించాలి**

**ర్యాలీలో నగర మేయర్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

రాజ్యాంగ పరిరక్షణ కోసం మహాత్మా గాంధీ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరించే విధంగా వారి ఆశయాలను మరొక్కసారి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం ఖమ్మం నగరంలో ఉత్సాహభరితంగా సాగింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు శనివారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 44, 45, 49, 50 డివిజన్ల లో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్.. కార్యక్రమం నిర్వహించారు. 44 డివిజన్లో ప్రారంభమై 50 డివిజన్లో ముగిసింది. ఈ సందర్భంగా 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నగర మేయర్ పూనుకొల్లు నీరజ, పార్టీ నగర అధ్యక్షుడు జావిద్ మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం పరిరక్షించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, అందుకోసం జాతి మొత్తాన్ని మరొకసారి మేల్కొల్పాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని వారు పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టామని పేర్కొన్నారు.



వారితో పాటుగా టూ టౌన్ ఇంచార్జ్ తోటకూరి శివయ్య, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడారు. భారత దేశం నేడు విపత్కర పరిస్తితులు ఎదుర్కొంటుందన్నారు. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదని ఆరోపించారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవలసిన ఆవశ్యకత మనందరి బాధ్యతగా భావించాలన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్.. కార్యక్రమం చేపట్టిందన్నారు. 50 డివిజన్ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి శరత్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 49 వ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు మరియు 44వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు జగదీష్, రెండో డివిజన్ కార్పొరేటర్ మలీద్ వెంకటేశ్వర్లు గారు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

**వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో కేంద్ర, బీహార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

జాతీయ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నీ బీహార్ పోలీసులు అడ్డుకుని మరియు అంబేద్కర్ హాస్టల్‌లో దళిత విద్యార్థులను కలవకుండా ఆపినందుకు నిరసనగా కేంద్ర బీహార్ ప్రభుత్వాలకు వ్యతిరేక ంగా యువజన కాంగ్రెస్ సాధ్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. మోడీ, నితీష్ కుమార్ లు రాహుల్ గాంధీకి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ దేశం లో లేకుండా చేయాలనే దురుద్దేశంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ బిజెపి చేస్తోందని యువజన కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మతతత్వ బీజేపీ పార్టీ కి త్వరలోనే దేశ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అని దానికి ఈ కేసులు, ఎఫ్ఎఆర్ లు స్పష్టమైన సంకేతం అని వారు పేర్కొన్నారు . ఇప్పుడు, దర్భంగా పోలీసులు రాహుల్ గాంధీ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వచ్చిన నివేదికలు వారి పాలిత రాష్ట్రాలలో బిజెపి ఎన్డీఏ రాజకీయ ప్రతీకారం రుజువు చేస్తున్నాయి, అన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారం, ఖమ్మం



జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ సెంటర్ లో ఎన్ డి ఏ ప్రభుత్వంలో భాగస్వామ్యం అయినటువంటి జె డి యు బీహార్ రాష్ట్రప్రభుత్వ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ దిష్టి బొమ్మ దహన చేశారు . ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఉపాధ్యక్షులు బాల గంగాధర్, ఆదర్శ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల మహేష్, క్రాంతి కుమార్, పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు కిరణ్, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సత్యం (నిప్పు), ఖమ్మం నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఖైజర్, ముదిగొండ మండల అధ్యక్షులు నాగరాజు, ఖమ్మం పట్టణ యువజన నాయకులు ఆర్ కె నాయుడు, జితేందర్ నాయుడు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీని అభినందించిన న్యాయమూర్తి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

మే 5 నుంచి 12 వరకు ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ లో జరిగిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించినందుకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన క్రీడాకారుడు మోడెం వంశిని భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివ నాయక్ అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించి భారతదేశం యొక్క ఖ్యాతిని ప్రకాశింప చేసిన మోడెం వంశీని అభినందించారు. అంతేకాకుండా మారుమూల ఏజెన్సీ ప్రాంతం నుంచి ఒక ఆదివాసి గిరిజన యువకుడు ఇంటర్నేషనల్ స్థాయిలో బంగారు పతకాలు సాధించడం



భద్రాచలం డివిజన్‌కే గర్వకారణం అని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇది యువతకు స్ఫూర్తినిచ్చే గొప్ప విషయం అని కూడా తెలిపారు. తను కుడా ఒకప్పుడు కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించానని చెప్పి, తన తమ్ముడు కూడా జూడో లో స్టేట్ గోల్డ్ మెడల్ సాధించిన విషయం గుర్తు చేశారు. అప్పట్లో మాకు ఎలాంటి సహాయ సహకారాలు అందక క్రీడలను విడిచిపెట్టామని తెలియ చేశారు. కానీ మోడెం వంశీ కి భద్రాద్రి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు వెన్నంటి ఉండి తనను ఈ స్థాయికి తీసుకుని వచ్చినందుకు సభ్యులను ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి, వైద్యులు డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు రావి రామ్మోహన్రావు, పామరాజు తిరుమల్ రావు, సాధన పల్లి సతీష్, డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ గుగులోతు శోభ నాయక్, తదితరులు పాల్గొన్నారు.




# లైసెన్స్‌డ్ సర్వేయర్లకు 50 రోజుల పాటు శిక్షణ

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం, మే 17, ప్రభాత వార్త :

లైసెన్సుడ్ సర్వేయర్లకు 50 రోజుల పాటు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ప్రకారం 5 వేల మంది లైసెన్సుడ్ సర్వేయర్లకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, జిల్లా హెడ్ క్వార్టర్ లలో 50 రోజుల పాటు శిక్షణ అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎంపికైన ప్రైవేట్ లైసెన్సుడ్ సర్వేయర్లకు మే 26 నుంచి జూలై 26 వరకు 50 రోజుల పాటు ఇల్లందు క్రాస్ రోడ్డు నందు గల ట్రైనింగ్ అండ్ టెక్నాలజీ డెవలప్మెంట్ సెంటర్ నందు శిక్షణ అందించడం జరుగుతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రవీంద్రభారతిలో ఖమ్మం నర్తకి జై శ్రీ ప్రదర్శన

ఖమ్మం కల్చరల్ మే 17 ప్రభాతవార్త:



హైదరాబాద్ రవీంద్ర భారతి లో విష్ణు విలాసంలో నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది ఇందులో భాగంగా ఖమ్మం పట్టణం లో కూచుపూడి నాట్యం గురువు లు అయిన నందిరెడ్డి . మాధవరావు గురువు లా ఆధ్వర్యంలో నైనకంటి. హరికృష్ణ శర్మ, గాయత్రి దంపతుల పెద్ద పాప జైశ్రీ.... నాట్యప్రదర్శన చేసి ప్రేక్షకులు ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధిలుగా శాసన సభ్యులు, గాయకులు, గోరేటి వెంకన్న విచ్చేసి నాట్యం చేసిన చిన్న పిల్లలకు బహుమతులు అందజేశారు.

# గాయపడిన ఆటో డ్రైవర్‌ను పరామర్శించిన ఆటో జేఏసీ నాయకులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపాడు మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్, మెకానిక్ షేక్ ఇమామ్ పాషా కుడి చేయి ఆపరేషన్ అయిన సందర్భంగా శనివారం భద్రాచలం డివిజన్ ఆటో వర్కర్స్ యూనియన్ జేఏసీ చైర్మన్ మర్మం శంకర్ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని వారిని పరామర్శించారు. పరామర్శించిన వారిలో భద్రాచలం థియేటర్ సెంటర్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ షేక్ ఖయ్యూం పాషా, చెక్ పోస్ట్ శ్రీనివాస్, రమేష్ బాబు, ఆటో జానీ, తెలంగాణ ఉద్యమకారుడు దాసరి సాంబ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఈపీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

**- డైరెక్టర్(ప్రాజెక్ట్అండ్‌ప్లానింగ్)(పా)కు వినతిపత్రం అందజేసిన ఆపరేటర్లు**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 17 ః**

సింగరేణిసంస్థలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్లకు సూటబుల్‌జాబ్‌తో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈపీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్(ప్రాజెక్ట్అండ్‌ప్లానింగ్)(పా) కొప్పుల వెంకటేశ్వర్లును శనివారం కొత్తగూడెం హెడ్‌ఆఫీసులో కలిపి వినతిపత్రం అందజేశారు. ఉత్పత్తి, ఉత్పాదకతలో ప్రధాన పాత్ర పోషించే ఈపీ ఆపరేటర్లకు సమయానికి పదోన్నతులు ఇచ్చే విధంగా యాజమాన్యం మరింత చొరవ తీసుకోవాలని, వివిధ ట్రైనింగ్‌ల నిమిత్తం ఇతర రీజియన్లకు వెళ్లే ఆపరేటర్లకు రానుపోను ఓడీ ఇవ్వాలని కోరారు. తొలుత నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లుకు శాలువా కప్పి సత్కరించారు. అదేవిధంగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫన ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో ఎక్స్‌లెన్స్ జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా సింగరేణి సీఅండ్‌ఎండీ ఎన్.బలరాంకు శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థ మరింత పురోగతి సాధించేందుకు కొత్త గనులు ప్రారంభించాలని, ఉన్న గనులకు విస్తరణ అనుమతులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ.నాసర్‌పాషా, ఎన్.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ప్రభుత్వ ఫలాలు అందేలా కృషిచేస్తా

**- ప్రతిసమస్యను పరిష్కరిస్తా**

**- మణుగూరు మండల అధికారులతో సమీక్షా సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, మే17 ః**





ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హులైన ప్రతిఒక్క నిరుపేదకు ప్రభుత్వ ఫలాలు అందేలా కృషిచేస్తానని, ప్రతి గ్రామంలో సమస్యలు పరిష్కరిస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం బుగ్గ గ్రామంలో అన్నిశాఖల ప్రభుత్వ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజాప్రభుత్వం ప్రజలకు అన్నిరకాలుగా మేలుచేస్తుందన్నారు. రాష్ట్రప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒకొక్కటిగా అమలుచేస్తుందన్నారు. మండలంలోని అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలన్నారు. మారుమూల బుగ్గ పంచాయతీలో సుమారు రూ.6కోట్ల వ్యయంతో నిర్మించే, నిర్మించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బీ అధికారులు, ప్రభుత్వ అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

మణుగూరు మండలం బుగ్గ గ్రామపంచాయతీలో రూ.5కోట్ల 25లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న తారు రోడ్డు(బీటీరోడ్డు నుంచి బుగ్గ, ఖమ్మంతోగు వరకు), బ్రిడ్జీ పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం శంకుస్థాపన చేశారు. అదేవిధంగా బుగ్గ గ్రామంలో పూర్తిస్థాయిలో నిర్మాణంకాని 10 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను రూ.55.40లక్షల వ్యయంతో పూర్తిచేసి ప్రారంభించారు. అనంతరం రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన బుగ్గ గ్రామపంచాయతీ నూతన కార్యాలయాన్ని రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రామానుజవరం లిఫ్ట్‌కు మరమ్మత్తులు చేయాలి

**- మంత్రి తుమ్మలకు సీపీఐ నాయకుల వినతి**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 17ః** మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో గోదావరిపై నిర్మించిన లిఫ్ట్‌కు మరమ్మత్తులు చేయాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి, జిల్లా కార్యదర్శి ఎస్కే.షాబీర్‌పాషాలు శనివారం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన మంత్రి వెంటనే మరమ్మత్తులు చేయిస్తానని హామీనిచ్చినట్లు వారు తెలిపారు.

## ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన తాతా సుధాకర్



**కొణిజర్ల మే 17 ప్రభాతవార్త:**

వైరా నియోజవర్గం పరిధిలో గల వైరా మున్సిపాలిటీలో అంతర్భాగంగా ఉన్న పల్లిపాడు గ్రామ 17వ డివిజన్లో ఎన్టీ రామారావు విగ్రహం పెట్టడం కొరకు శనివారం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కొంజర్ల మండల తెలుగు దేశం పార్టీ మాజీ అధ్యక్షులు తాతా సుధాకర్ హాజరై కొబ్బరికాయ కొట్టి భూమి చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు సేవలను స్మరించు కొనుటలో భాగంగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపి, ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు చెరుకూరి చలపతిరావు, మాజీ నియోజకవర్గ ఇన్చార్జి నంద్యాల రవికుమార్, టిడిపి జిల్లా నాయకులు 18వ కౌన్సిలర్ దానాకులు వేణు, 17 డివిజన్ కౌన్సిలర్ తడికమళ్ల నాగేశ్వరావు, దామా శ్రీనివాసరావు, మండల నాయకులు మాదిన్ని రామారావు, మోత్కూరి వెంకటేశ్వరరావు, వెంకట్, తాటిపెల్లి శ్రీనివాసరావు, ఎస్కె ఉద్ధండు, సాయి, రచ్చ నాగభూషణం, నంద్యాల కోటి, నరసరావు, రవి, శీను, హనుమంతరావు, మేడా వెంకటేశ్వర్లు, శ్రీను, వెంకటేశ్వర్లు సైదులు, తదితరులు పాల్గొన్నారు.




## చినరావిగూడెం ఇసుక సొసైటీ అడహాక్‌కమిటీ ఎన్నిక

**మణుగూరు, ప్రభాతవార్త, మే17 ః**



మణుగూరు మండలం చినరావిగూడెం సమ్మక్క-సారక్క ఇసుక ట్రైబల్‌సొసైటీ అడహాక్‌కమిటీని ఎన్నుకున్నారు. శనివారం చినరావిగూడెం గ్రామంలో డీసీవో కార్యాలయం నుంచి వచ్చిన అధికారుల సమక్షంలో కమిటీని బైలా ప్రకారం ముగ్గురు సభ్యులతో అడహాక్‌కమిటీని ఎన్నుకున్నట్లు త్వరలోనే పూర్తికమిటీని ఎన్నుకోనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు డి.రాజు, ఏఎస్ఆర్.హనుమాన్, ఎస్సై మనీషా తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వైద్యశిబిరం

**మణుగూరు, ప్రభాతవార్త, మే17 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సేవాసమితి, సింగరేణి వైద్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రామానుజవరం గ్రామంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 102మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్లు డాక్టర్ సులోచన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది షారోన్, రూపాశ్రీ, రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌పార్టీ బీసీసెల్ మండల అధ్యక్షునిగా అక్కి నర్సింహారావు

**మణుగూరు, ప్రభాతవార్త, మే17 ః**




మణుగూరు మండల బీఆర్ఎస్‌పార్టీ బీసీసెల్ అధ్యక్షులుగా అక్కి నర్సింహారావును ఎన్నికచేసినట్లు ఆపార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు శనివారం తెలిపారు. అదేవిధంగా మండల బీఆర్ఎస్‌పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులుగా దేగల సంపత్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఓంకార్ జీవిత చరిత్రను పాఠ్యాంశములలో చేర్చాలి

**ఎం సి పి ఐ ( యు ) పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి**

*మే 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

మే 12, 2025 తేదీన మచ్చాపూర్ వద్ద ఎం సి పి ఐ (యు) నిర్మాత, అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ, స్తూపం పునర్ నిర్మాణ ప్రారంభ సభ విజయవంతమైందని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి స్థానిక హనుమకొండ ప్రెస్ క్లబ్ లో పత్రిక విలేకరుల సమావేశంలో అన్నారు. మచ్చపూర్ లో జరిగిన సభకు హాజరై ఉత్తేదికరమైన ఉపన్యాసాలు ఇచ్చిన కమ్యూనిస్టు నేతలకు, సామాజిక నేతలకు, కవులకు, కళాకారులకు, సభకు పెద్ద ఎత్తున కదిలి వచ్చిన ప్రజలకు, ఎం సి పి ఐ (యు) శ్రేణులకు ఈ కార్యక్రమం విజయవంతం కావడం కోసం ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించిన శ్రేయోభిలాషులందరికీ, ఈ కార్యక్రమంను తమ భుజ స్కందాలపై వేసుకొని విజయవంతం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి, వరంగల్ డివిజన్ నాయకత్వమునకు, ఎం సి పి ఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని గాధగోని రవి అన్నారు. మే 12, 2025 న ప్రారంభమై మే 12, 2026 వరకు సంవత్సరం పాటు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని అందులో భాగంగా కామ్రేడ్ ఓంకార్ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ, తదుపరి ప్రజాక్షేత్రంలోనూ ప్రజల పక్షాన నిలిచి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా త్యాగాలు చేయడమే కాకుండా, శాసనసభ సభ్యులుగా, చట్ట సభల కు వన్నె తెచ్చిన తీరు, నేటి తరానికి స్ఫూర్తి కలిగించే కార్యక్రమ. పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తాం అని గాధగోని రవి అన్నారు. ఏ లక్ష ్యం కోసం అయితే తన జీవితాన్ని త్యాగం చేశారో ఆ లక్ష ్యం నేటి తరానికి తెలియ చెప్పాల్సిన బాధ్యత నేటి ప్రభుత్వాలకు ఉందని ఆ మేరకు వరంగల్ కార్పొరేషన్ లో కామ్రేడ్ ఓంకార్ శృతి వనం కోసం రెండు ఎకరాలు కేటాయించి వారి కాంస్య విగ్రహాన్ని పెట్టాలని, వరంగల్ నర్సంపేట రహదారికి ఓంకార్ పేరు పెట్టాలని , నర్సంపేటలో స్మారక పార్క్ నిర్మాణం చేయాలని, నర్సంపేట మెడికల్ కాలేజీకి వల్లభనగర్ క్రీడా స్టేడియం నకు అమరదీవి కామ్రేడ్ ఓంకార్ పేరు పెట్టాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పోరాట యోధుడిగా అసెంబ్లీకి వన్నె తెచ్చిన నేతగా ఓంకార్ కాంస్య విగ్రహాన్ని పెట్టాలని, ఓంకార్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ను అమరజీవి కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు సందర్భంగా డిమాండ్ చేస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఈ సమావేశానికి ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి , రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, గడ్డం నాగార్జున, మా సావిత్రి లు పాల్గొన్నారు.




# సరస్వతీ పుష్కరాలకు పెరిగిన రద్దీ

**కాళేశ్వరం కు మూడవరోజు శనివారం 15000 మంది ఆర్టీసీ ప్రయాణికులు**

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

*మే 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

సరస్వతి పుష్కరాలకు శనివారం మూడవరోజు సాయంత్రం ఏడు గంటల వరకు 15,000 మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని ఆర్టిసి వరంగల్ రీజియన్ మేనేజర్ డి విజయభాను ప్రభాతవార్తకు తెలియజేశారు. పుష్కర ప్రయాణికులు రోజురోజుకు పెరుగుతున్నారని మొదటి రోజు 6500 మంది రెండవ రోజు 10,000 మూడవరోజు 15000 ఇలా రోజురోజుకు పుష్కర ప్రయాణికులు పెరుగుతున్నారని అన్నారు. మూడవరోజు రాత్రి 7 గంటల వరకు వరంగల్ జిల్లాలోని తొమ్మిది డిపోల నుండి 230 బస్సుల లో ప్రయాణించారని అత్యధికంగా హనుమకొండ, భూపాలపల్లి నుండి ప్రయాణికులు ప్రయాణించారని అన్నారు. పెరుగుతున్న రద్దీ కనుగుణంగా బస్సులను నడుపుతున్నామని బస్సులలో మహిళా ప్రయాణికులు ఎక్కువగా ఉన్నారని వారందరూ మహాలక్షి ్మ పథకం బస్సుల్లో ప్రయాణిస్తూ అధిక సంఖ్యలో పుష్కర స్నానాలకు వెళ్తున్నారని అన్నారు. మహాలక్షి ్మ పథకం వల్ల ఆర్టీసీకి అధిక ఆదాయం వస్తుందని ప్రభాతవార్తకు తెలియజేశారు. ఆదివారం నాలుగవ రోజు అత్యధికంగా ప్రయాణికులు ప్రయాణించే అవకాశం ఉందని ప్రభాతవార్తకు తెలియజేశారు. పుష్కర ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా రద్దీ కనుగుణంగా బస్సులను రిజర్వుగా ఉంచమని అన్నారు. కాబట్టి సరస్వతి పుష్కర స్థానాలకు వెళ్లే ప్రయాణికులు అందరూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సురక్షి తంగా క్షేమంగా గమ్యస్థానం చేరాలని ప్రైవేటు వాహనం వద్దు, ఆర్టీసీ బస్సు ముద్దు అని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను అన్నారు. హన్మకొండ బస్టాండ్ లో ఎప్పటికప్పుడు పుష్కర బస్సుల ఏర్పాట్లను పరిశీలిస్తూ అధికారులకు తగు సూచనలు ఇస్తున్నారు.




# వయోవృద్ధులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

*మే 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

శనివారం వయోవృద్ధుల డే కేర్ సెంటర్ జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో సైబర్ నేరాలు మరియు వాటిపై అవగాహన సదస్సు వయోవృద్ధుల సంక్షేమ సంఘం గోపాలపురం హనుమకొండ మరియు బన్ను ఆరోగ్యద సేవా సొసైటీ హనుమకొండ వారి సహకారంతో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో శ్యామ్ కుమార్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎల్పిజి ఇండియా హైదరాబాద్ వారు వయోవృద్ధులకి సైబర్ నేరాలు వాటి రకాలు, సైబర్ నేరం జరిగినప్పుడు ఎలా స్పందించాలి ? ఎలా ఫిర్యాదు చేయాలి ? చేరవాణిని సురక్షి తంగా ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శ్యాం కుమార్ వివరించారు. వయోవృద్ధులు మహిళలు మొబైల్ ఫోన్ ఉపయోగం పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సైబర్ నేరం జరిగినప్పుడు జాతీయ సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా డబ్ల్యు డబ్ల్యు డాట్ సైబర్ క్రైమ్ డాట్ జివో వి డాట్ ఇన్ ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సంస్థ గోపాలపురం అధ్యక్షులు శ్రీ దామెర నర్సయ్య, వరంగల్ సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు డాక్టర్ చంద్రమోళి, జిల్లా కమిటీ సభ్యులు శ్రీమతి అనితారెడ్డి, బన్ను స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వీరమల్ల చంద్రజిత్ రెడ్డి, మరియు శ్రీ టి. యుగేందర్, కార్యదర్శి వయోవృద్ధుల సంక్షేమ సంస్థ గోపాలపురం, జిల్లాలోని వివిధ వయోవృద్ధుల సంక్షేమ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇకనుంచి వృద్ధుల డే కేర్ సెంటర్ హనుమకొండలో వృద్ధుల సంక్షేమ సంస్థ ప్రతినిధులతో జిల్లా కమిటీ ఏర్పాటు మరియు వృద్ధులకు సంబంధించిన అన్ని సంక్షేమ కార్యక్రమాల వైద్య, ఆరోగ్య శిబిరాలు, న్యాయ సేవ వివరాలు, వయోవృద్ధుల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే కేంద్రంగా రూపుదిద్దుకోనున్నది. అందరి సహకారంతో 80 మంది వివిధ సంస్థల నుండి మరియు బన్ను స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొనడం జరిగిందని వయోవృద్ధుల సంక్షేమ సంస్థ గోపాలపురం కార్యదర్శి తెరాల యుగంధర్ అన్నారు.









**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# షరతులు లేకుండా రాజీవ్ కోసం రుణాలు మంజూరు చేయాలి

ఇల్లెందు అర్బన్, మే 17, ప్రభాతవార్త:



షరతులు లేకుండా రాజీవ్ కోసం రుణాలు మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మేకల కోరారు. మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రిని మంత్రులను కలిసి వినతి పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రాజీవ్ వికాసం రుణాలను సివిల్ స్కోర్ లేకుండా బ్యాంక్ అధికారులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు తెలిపారు అంటూ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు రాజీవ్ కోసం రుణాలకు సంబంధించి సివిల్ స్కోర్ లేకుండా మంజూరు చేయాలని, బ్యాంకు అధికారులు సైతం నిబంధన పాటించాలని పేర్కొన్నారు.

---

# ఆన్లైన్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించండి

- ప్రతి రైతుకు 11 అంకెల గుర్తింపు సంఖ్య తప్పనిసరి
- గుర్తింపు కలిగిన రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు
- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- కామేపల్లి ఏవో బి.తారా దేవి

కామేపల్లి, మే 17 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలోని 6 క్లస్టర్లలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంను మండల వ్యవసాయ అధి కారి బి.తారాదేవి శనివారం పరిశీలించారు.కామేపల్లి,పొన్నెకల్లు, ముచ్చర్ల ,మద్దు లపల్లి ,కొత్త లింగాల,కొమ్మినేపల్లి లోని రై తు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధి కారులు ఆన్లైన్లో నమోదు చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను పరిశీలించారు.జాస్తిప ల్లి ,మద్దులపల్లి,ఊటుకూరు రైతులు డే టా ఆన్లైన్ నమోదు కొరకు వస్తున్నందు న,ఆయా రెవెన్యూ గ్రామాల రైతులు గ మనించి వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు ప్రక్రియను చేయించుకో వా లని కోరారు.వ్యవసాయ విస్తరణ అధికా రులు ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవం తంగా పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు.ఫార్మర్ రిజిస్ట్రీ వలన ఉపయోగా లు రైతులకు ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు లబ్ధిపొందాలంటే " ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్లో" 11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి అన్నారు. ఈనెల 5 నుంచి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు భూ భారతి పోర్టల్ లో భూమి ఉ న్న ప్రతి రైతు వారి ఆధార్ కార్డు, పట్టాదా ర్ పాస్ పుస్తకం, ఆధార్ లింక్ అయిన ఫోనుతో మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈవో)లను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రైతు గుర్తింపు సంఖ్య (ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్ ) కొర కు నమోదు చేసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు, పీఎం కిసాన్, ప్రధాన మంత్రి ఫసల్ బీమా, రాష్ట్రీయ కృషి వికా స్ యోజన, భారత ఆహార భద్రత మిష న్ ఇలాంటి మరెన్నో పథకాలు రైతులకు అందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్ప నిసరి అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసా య విస్తరణ అధికారులు బి.శ్రీ కన్య, పి . వేదిత, జి.ఉష,బి.జగదీశ్వర్, జి.దీపక్ రెడ్డి, ఏ.రవికుమార్,రైతులు కాకర్ల వెంక టేశ్వర్లు, వెంకట నాగలింగం, అనంత రాములు,నల్లబోలు వెంకట్ రెడ్డి, బన్సీ లాల్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల క్షేత్ర సందర్శన

అశ్వారావుపేట అర్బన్, మే 17 ప్రభాతవార్త:



ఉభయ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన 80 మంది రైతులు స్థానిక వ్యవసాయ కళాశాలలో కళాశాలకు క్షేత్రస్థాయి సందర్శనకు శనివారం రావడం జరిగింది. ఈ క్రమంలో వివిధ పంట్లనైన కూరగాయలు ముఖ్యంగా మునగ, మామిడి, కొబ్బరి, ఆయిల్ పామ్ గురించి విపులంగా యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. దీనిలో ముఖ్యంగా రైతులు ఎలాంటి పంటలు ఎలా పండిరచాలి, సరైన సమయంలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణలు, నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. ముఖ్యంగా పామాయిల్, కొబ్బరి తోటల్లో అంతర పంటలుగా ఎలాంటి పంటలు వేసుకోవచ్చు అనే అంశం గురించి తెలిపారు. కళాశాలలో నూతనంగా తయారుచేసిన ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ మోడల్ గురించి దాని యొక్క ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. నీలిమ, డాక్టర్ ఎన్ చరిత సమన్వయపరిచి అవగాహన కల్పించారు.

## మత్స్యకారులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

కూసుమంచి, మే 17 (ప్రభాతవార్త) :

మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో మత్స్య అభివృద్ధి : యాజమాన్య పద్ధతులు అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం శనివారం 3వ రోజు విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో ఖమ్మం, నిజామాబాద్, హనుమకొండ, కామారెడ్డి, కొమరం భీమ్, నాగర్ కర్నూల్, సూర్యాపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సిరిసిల్ల జిల్లాల (10 జిల్లాలు) నుంచి 30 మంది మత్స్య కారులు హాజరైనారు. డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ మాట్లాడుతూ.. నెల రోజులు నేర్పించాల్సిన ఈ కార్యక్రమాన్ని పట్టుదల, కృషి నిబద్ధతతో మా శాస్త్రవేత్తలు మూడు రోజుల్లోనే మత్స్య రైతులకు సంపూర్ణంగా అర్థమయ్యేలా క్షేత్రస్థాయిలో రైతులకు తర్ఫీదు ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా చేపల పెంపకంలో వాడే వివిధ రసాయన పదార్థాల లాభనష్టాల గురించి మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు కావున మన మత్స్య రైతులు అందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బి. నాగులు నాయక్, డిస్ట్రిక్ట్ ఫిషరీస్ ఆఫీసర్, సూర్యాపేట జిల్లా మాట్లాడుతూ తెలంగాణ మత్స్యకారులు చేపల పెంపకం తో పాటు చేపల విలువ ఆధారిత ఉత్పత్తులు, చేపల మార్కెటింగ్ మీద కూడా దృష్టి సారించి మంచి లాభాలను పొందాలని సూచించారు. పి శాంతన్న మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ..చేపల చెరువులలో వాడే చేపల మేత తయారీ, బయోమాస్ క్యాలిక్యులేషన్, ఫీడింగ్ రేషియో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు అందిస్తున్న వివిధ రకాల సబ్సిడీ స్కీమ్ ల గురించి తెలంగాణ ముత్యకారులకు సంక్షిప్తంగా తెలియపరిచారు. అదేవిధంగా బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ..చేపల పెంపకంలో నీటి నాణ్యత ప్రమాణాలు, వాటి గుణగణాలను గూర్చి వివరిస్తూ, వాటిని వాటర్ కిట్స్ సహాయంతో ఎలా నిర్ధారించాలో క్షేత్రస్థాయిలో రైతుల చేత నిర్ధారణ చేసి చూపించారు. అలాగే చేపల చెరువులలో నీటి యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ఎస్. నాగరాజు సీనియర్ రీసెర్చ్ ఫెల్లో, మత్స్య పరిశోధనా స్థానం, పాలేరు మాట్లాడుతూ"చేపల చెరువులల్లో సర్వసాధారణంగా వచ్చే చేపల వ్యాధులను గూర్చి, వాటి నివారణ మార్గాలను గురించి అదేవిధంగా చేపలకు వచ్చే వ్యాధులను నిర్ధారించడానికి, వ్యాధి నివారణ చర్యలు చేపట్టడానికి, కేంద్ర ప్రభుత్వం వారి సహకారంతో ఎన్ బి ఎఫ్ జి ఆర్ నాస్ఫాడ్ వారు కలిసి సంయుక్తంగా ప్రవేశపెట్టిన "రిపోర్ట్ ఫిష్ డిసీజెస్ యాప్" గురించి తెలంగాణ మత్స్య రైతులకు సవివరంగా వివరించడం జరిగింది. చివరిగా ప్రశంస పత్రాలను మత్స్య రైతులకు అందించారు. కార్యక్రమములో బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త, పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త, శిగా నాగరాజు తాటికొండ భార్గవి (యంగ్ ప్రొఫెషనల్స్)పాలేరు మొదలగువారు పాల్గొన్నారు.

# రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలి

అశ్వారావుపేట రూరల్, మే 17 ప్రభాతవార్త:



రైతులు సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలని శాస్త్రవేత్తలు పి శ్రీలత, డాక్టర్ డి స్రవంతి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. పంట సాగులో మెలుకవలు పాటించాలని, పంట సాగు ఖర్చు తగ్గించుకునే విధానాలను, సమగ్ర సస్యరక్షణ చర్యలను వివరించారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడే విధానాలను, పంట మార్పిడి పద్ధతి అవలంబించాలని, అంతర్ పంటల సాగు చేసుకొని సుస్థిర ఆదాయాన్ని పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివరామ ప్రసాద్, వెటర్నరీ డాక్టర్ స్వప్న, వ్యవసాయ విస్తరణ అధికారులు రవీంద్రరావు, సతీష్, పంచాయతీ సెక్రటరీ అలివేలు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తార్కిక ఆలోచనల్ని పెంచే ఆట చదరంగం

హెచ్ఎం: పి హరిత

అశ్వారావుపేట టౌన్, మే 17 ప్రభాతవార్త:



ప్రత్యర్థులను ఎదుర్కొనే విధానంపై అవగాహన కల్పించడంతోపాటు తార్కిక ఆలోచనల్ని చదరంగం ఆట పెంపొందిస్తుందని అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో విద్యార్థులకు శనివారం చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదరంగం ద్వారా విద్యార్థులకు వినోదంతో పాటు ఉన్నత మైన వ్యక్తిత్వాన్ని, వ్యూహాత్మక ఆలోచనలను అభివృద్ధి చేయవచ్చునని అన్నారు. శిబిరంలో నిర్వహించిన చదరంగం పోటీలలో 9వతరగతి చదువుతున్న డి ధరణి విజయాన్ని సాధించగా 6వతరగతి చదువుతున్న లోకేష్ ద్వితీయస్థానంలో నిలిచాడు. విజేతలకు శిక్షణా శిబిరం ముగింపు రోజున బహుమతులను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ కొండలరావు, సిఆర్పి ప్రభాకరాచార్యులు, పిఇటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## 19న మందలపల్లిలో గ్రామ సభ

దమ్మపేట, మే 17 ప్రభాతవార్త:

ఈనెల 19వ తేదీ సోమవారం మధ్యాహ్నం మండలంలోని మందలపల్లి గ్రామ పంచాయతీలో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి డిస్ట్రిబ్యూటర్ కెనాల్ కోసం భూసేకరణ నిమిత్తం గ్రామసభను నిర్వహించనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో మందలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం 1గంటకు జరుగు గ్రామ సభకు రైతులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.




## బోరు వేయించిన ఎమ్మెల్యే జారే


దమ్మపేట రూరల్, మే 17 ప్రభాతవార్త :



ఎన్నో ఏళ్ల నాటి నుంచి మంచినీటి సమస్యతో దమ్మపేట మండలం చిన్న గొల్లగూడెం గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను గొల్లగూడెం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. చిన్న గొల్లగూడెంలో మంచినీటి సమస్యను ఎమ్మెల్యే బోరు వేయించి ఎన్నో ఏళ్ల నాటి మంచినీటి సమస్యను తీర్చారు. ఎన్నో ఏళ్ల నాటి మంచినీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దమ్మపేటలో ఆర్టీవో దళారీల దోపిడీ

దమ్మపేట రూరల్, మే 17 ప్రభాతవార్త :



| | |
|---|---|
| Regn. Number | TS28L0028 |
| Regd. Owner | A SATYAVANI |
| Address | HNO.2-33., MANDALAPALLI.,.. |
| Maker's Class | UNICORN BSVI |
| Vehicle Class | MOTOR CYCLE |
| Mth. Yr. of Mfg | 11/11/2020 |
| Fuel Used | PETROL |
| Chassis Number | ME4KC401LLA159414 |
| Engine Number | KC40EA0158805 |
| Cubic Capacity | 163.0 |
| Wheel Base | 1335 |
| Seating Capacity | 2 |
| Unladen Weight | 140.0 |
| Color | P BLACK |
| Date of Registration | 14/07/2021 |
| Regn. Valid Upto | 13/07/2036 |
| Tax | 13/12/2032 |
| Hypothecated To | |


Signature of the Owner

Registering Authority RTA BHADRADRI

INSURANCE DETAILS

| | |
|---|---|
| Vehicle Number | TS28L0028 |
| Owner Name | A SATYAVANI |
| Address | HNO.2-33., MANDALAPALLI.,.. |
| Chassis Number | ME4KC401LLA159414 |
| Engine Number | KC40EA0158805 |
| Month Year of Manufacture | 11/11/2020 |

దమ్మపేట మండలంలో ఆర్టీవో ఏజెంట్లు వాహన యజమానుల వద్ద దోపిడీకి పాల్పడుతున్నారని కేంద్ర, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రులకు, ఉన్నత అధికారులకు పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే గతంలో దమ్మపేట మండలం సత్తుపల్లి ఆర్టీవో పరిధిలో ఉండేది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పడిన అనంతరం దమ్మపేట, అశ్వారావుపేట మండలాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్టిఓ పరిధిలోకి వెళ్లాయి.గతంలో సత్తుపల్లి దగ్గర కావడంతో వాహనదారులు స్వయంగా ఆర్టీవో కార్యానికి వెళ్లి తమ వాహన రిజిస్ట్రేషన్, లైసెన్సులతో పాటు ఇతర పనులను చూసుకునేవారు.అనంతరం ఈ ప్రాంతం భద్రాద్రి కొత్తగూడెం ఆర్టీవో పరిధిలోకి వెళ్ళింది. కొత్తగూడెం దూర భారం కావడంతో వాహనదారులు దళారులపై ఆధారపడడం ప్రారంభమైంది. మండల పరిధిలోని మందలపల్లి క్రాస్ రోడ్ లో ఓ దళారి ఏకంగా కార్యాలయాన్ని ప్రారంభించి ఆర్టీవో పరిధిలో పనులను అన్ని తాను చేసి పెడతానని అధిక మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నాడు. ఈ ప్రాంతంలో గిరిజనులు అధికంగా ఉండటంతో వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వేల రూపాయలు దోపిడీకి పాల్పడుతున్నాడు. డబ్బులు తీసుకుని పనులు చేయకుండా ముఖం చాటు వేయడంతో నిత్యం అతని కార్యాలయం చుట్టూ వాహనదారులు ప్రదక్షణ చేయలేక లబోదిబోమంటున్నారు. ఈ నేపథ్యంలో మందలపల్లికి చెందిన అడపా దుర్గాప్రసాద్ తన తల్లి పేరిట వాహనాన్ని కొనుగోలు చేసి ఫైనాన్స్ ద్వారా రుణం పొంది కొద్ది కాలం తరువాత వేరే వారికి విక్రయించారు. తను గ్రామంలో లేకపోవడంతో ఈ పనిని ఓ దళారికి అప్పగించాడు. ఈ పనికి వేలల్లో డబ్బులు వసూలు చేసిన దళారి పనిచేయకుండా ఇదిగో చేస్తా అదిగో చేస్తా అంటూ చెబుతూ కాలం నిలదీస్తున్నాడు. ఈ పనికి మళ్లీ డబ్బులు ఇస్తేనే తన పని చేస్తానని చెప్పటంతో ఆ పనిని అప్పగించిన బాధితుడు. తను చలానా చెల్లించిన ఆన్లైన్లో పెండింగ్ చూపించడంతో ఆగ్రహించి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశాడు.



# వైరాలో జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

**వైరా, మే17, ప్రభాతవార్త:**

వైరా నియోజకవర్గంలో శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్, వైరా నియోజకవర్గ యువత యువకులకు ఉద్యోగ కల్పన కోసం వైరా నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్‌మేళాను ఈ నెల24న నిర్వహించనున్నారు. ఈ ఉద్యోగ కల్పన మెగాజాబ్ ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని, దానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క వారి స్వగృహంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ



సిటి కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, వైరా మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, కొణిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, కన్నెగంటి నగేష్, ఫనితి శ్రీను, నాయకులు జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్‌గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నల్లపు దుర్గాప్రసాద్, డాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మే కేటుగాళ్లపై తస్మాత్ జాగ్రత్త: ఏవో బాలాజీ

**కొణిజర్ల మే 17 ప్రభాత వార్త:**



నకిలీ విత్తనాలు అమ్మే కేటుగాళ్లపై రైతులు తస్మాత్ జాగ్రత్త కలిగి ఉండాలని స్థానిక కొణిజర్ల మండల వ్యవసాయ అధికారి బాలాజీ ఓ ప్రకటనలో శనివారం అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతులకు పలు సూచనలిస్తూ..కొద్ది రోజుల్లో వానాకాలం సీజన్ వస్తుందని, రైతులు మంచి విత్తనాలు ఎంపిక చేసుకొని వేసుకోవాలని ఆలోచించే సమయంలో మీ మీ గ్రామాల్లో గుర్తు తెలియని వారు వచ్చి మేము మంచి విత్తనాలు ఇస్తాము, తక్కువ ధరకు ఇస్తాము, మంచి దిగుబడి వస్తుందని, చదువుకోని రైతులను, తండా రైతులను మభ్య పెట్టి అమ్మే వారు, కానీ ప్రస్తుతం నకిలీ విత్తనాలు అమ్మేవారు అన్ని గ్రామాలలో తిరుగుతూ ఆదర్శంగా వున్న రైతులను కూడా టార్గెట్ చేసి మభ్యపెట్టి అమ్మే అవకాశం ఉందని, అలాంటి వారిపై ప్రతీ రైతు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని, మీ గ్రామానికి వచ్చే నకిలీ విత్తనాలు అమ్మేవారు చెప్పే మాటలు నేను క్రింద చెప్పిన విదంగా ఉంటాయని తెలుపుతూముందు మీ గ్రామానికి వచ్చి ఒక ఏజెంట్ ని ఏర్పాటు చేసుకుంటాడు వాడికి కొంత కమిషన్ ఇస్తాడని, వాడి ద్వారా గ్రామం లో తిరుగుతూ, మేము ఇచ్చే ప్రత్తి విత్తనాలు మరెక్కడా దొరకవని, మంచి దిగుబడి వస్తాయని మీ గ్రామ ఏజెంట్ తో కూడా చెపిస్తాడని మంచి రైతులు చెపితే మనం బాగా నమ్ముతామని,షాప్ లో దొరికే విత్తనాల కంటే మేము తక్కువ రేట్ కి ఇస్తామని నమ్మబలుకుతారని,షాప్ వాడు షాప్ రెంట్, కరెక్ట్ బిల్, గుమ్మస్తా జీతం అన్ని రైతు మీద వేసి రేట్ కట్టిస్తాడని రైతులను మాయమాటలతో మభ్య పెడుతారని,ఈ నకిలీ విత్తనాలు అమ్మేవారు మీ గ్రామం లో ప్రభుత్వం అధికారులు రాని సమయం లో అంటే ఉదయం 5 గంటల నుండి 8 లోపు వస్తారు, మళ్ళీ రాత్రి 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరుకు గ్రామాలలో తిరుగుతారని, మీరు తీసుకున్న విత్తనాలు తక్కువ ధరకు వస్తున్నాయి అని ఆశపడి తీసుకొంటే మీరు ఎన్ని లక్షలు పెట్టుబడి పెట్టిన దిగుబడులు రావని, ఒకవేళ్ళ నకిలీ విత్తనాలు అని మీరు తెలుసుకున్న మీ వ్యవసాయ అధికారి దెగ్గరకు వచ్చిన లీగల్ గా కేస్ పెడదాము అంటే మీ దెగ్గర బిల్ వుండడదు, మీకు అమ్మిన వాడు ఎవడో కూడా తెలియదని అప్పటికి మీ పొలం లో కొన్ని లక్షలు రూపాయలు పెట్టుబడి పెట్టి వుంటారని తెలిపారు.

**- నిషేధిత తీగి 3 విత్తనాలతో క్యాన్సర్ ముప్పు..**

గత సంవత్సరం నుండి్జ3 విత్తనాలు వేస్తె కలుపు మందులు కొట్టవలసిన అవసరం లేదు, మంచి దిగుబడులు వస్తాయి అని మభ్యపెడుతున్నారు ఈ విత్తనాలు ప్రభుత్వం నిసేదించటం జరిగింది దీని వలన కాన్సర్ వస్తుంది, కాని రైతులు కలుపు మందులు కొట్టకుండా మంచి దిగుబడులు వస్తాయి అని ఆశ పడి కొనే అవకాశం ఉంది, ఇప్పటికే ప్రతి గ్రామం లో 5 నుండి 10 మంది వివిధ కాన్సర్ తో బాధ పడుతున్నారు, ఈ నిషే దించ బడిన ఉత్తనాలు వేస్తె ఇంకా కాన్సర్ పిరిగే అవకాశం ఉంది, మన గ్రామం లో ఎవరు అయిన అమ్మిన, ఎక్కడనుండి కొని తీసుకొని వచ్చిన, మన గ్రామం లో వున్న కూలీలు ప్రత్తి తీయ్యటానికి వెళ్తారు వాళ్ళు అందరు అనారోగ్యం పాలు అవుతారు, మన గ్రామం ఆరోగ్యంగా ఉండాలి అంటే ఈ లాంటి నిషేదించ బడిన విత్తనాలు మన గ్రామం లో వస్తే మీ వ్యవసాయఅధికారి అయిన నాకు ఎ సమయం లో అయిన మీ ఫోన్ కి స్పంది స్తాను, నకిలీ విత్తనాలు అమ్మేవారు గుడ్డ సంచులలో, లేదా లూజు విత్తనాలును కంపిని పేరు లేకుండా ప్యాకిట్స్ గ్రామాలలో తిరిగి అమ్ముతారు రైతులు నకిలీ విత్తనాలు అమ్మేవారు విషయం లో జాగర్తగా ఉండి వారి సమాచారం అందించి వ్యవసాయ శాఖ కు సహకరించాలని,మీ తోటి రైతులు మోస పోకుండా ఆదుకోవాలని,కొణిజర్ల మండల పరిది ప్రజలకు మీకు తారసపడితే కొణిజర్ల వ్యవసాయ అధికారికి 8977748710 ఫోన్ చేయగలరని తెలిపారు.

# మతోన్మాద ఉగ్రవాద చర్యలు ఖండించాల్సిందే..

**- సిపిఐ నాయకులు భాగం హేమంతరావు**

**కారేపల్లి మే 17 ప్రభాతవార్త:**

మతోన్మాద ఉగ్రవాద చర్యలను యావత్ దేశం ఖండించాల్సిందని యుద్ధంలో మరణించిన సైనికుల మరణాలతో రాజకీయాలు అవసరమా అని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత్ రావు విమర్శించారు కారేపల్లి క్రాస్ రోడ్ లో శనివారం జరిగిన కారేపల్లి మండల కౌన్సిల్ సమావేశం పార్టీ సీనియర్ నాయకులు పాపినేని సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై భాగం మాట్లాడుతూ.....ఉగ్రవాద చర్యలను అందరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.సామ్రాజ్యవాదులు కనుసైగల్లో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కీలుబొమ్మగా మారిందన్నారు. ఉగ్రవాద చర్యలను మతం పేరుతో రుద్దటం దారుణమైన చర్య అన్నారు.దేశంలో ఉన్న ప్రధాన సమస్యలను పక్కదారి పట్టించేందుకు ఇటువంటి చర్యలు పాల్పడుతున్నారన్నారు.రైతాంగం కార్మిక వర్గం అనేక ఇబ్బందులకు గురవుతుందన్నారు దేశంలో నాలుగు లేబర్ కోడ్ తీసుకొని వచ్చి కార్మికుల హక్కులను విచ్ఛిన్నం చేస్తున్నారు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థల దోచి పెట్టుకోవడానికి 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తున్నారన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... ధరణి లో ఉన్న లోపాలు భూభారతతో తీర్చవలసిన అవసరం ఉందన్నారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఉన్నారు. అన్ని గ్రామాలలో శాఖ మహాసభలు పూర్తిచేసుకుని మండల మహాసభ నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గ ఇంచార్జ్ ఎర్రబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్ చెన్నై శెట్టి భూషయ్య పుచ్చకాయల శ్రీను అనంతరామయ్య వీరు నాయక్ వడ్డే వెంకటయ్య బట్టు సంగయ్య భాగం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**తల్లాడ, మే 17, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలో శనివారం జరిగిన పోట్రు కృష్ణయ్య కుమారుడు నవీన్ వివాహ వేడుక కార్యక్రమంలో, పాత మిట్టపల్లి కాలనీలో మాగంటి జమలయ్య కుమార్తె అక్షయ వివాహ వేడుకలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని ఇరు కుటుంబాల నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, తల్లాడ



మండల, పాత మిట్టపల్లి, మిట్టపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# రెబ్బవరం పాఠశాల ఉపాధ్యాయులను అభినందించిన జిల్లా కలెక్టర్

**వైరారూరల్, మే17, ప్రభాతవార్త:**



వైరా మండలం రెబ్బవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను శనివారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో నాల్గో స్థానంలో నిలిచిన తిరుమలదాసు మాధురి అత్యున్నత ప్రతిభ కనబరచడం పట్ల పాఠశాలలో వచ్చిన ఫలితాలను ఆధారంగా జిల్లా కలెక్టర్ మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వరరావుతో పాటు పాఠశాల ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థిని తిరుమలదాసు మాధురికి పురస్కారం అందజేసిన జిల్లా కలెక్టర్

**వైరా, మే17, ప్రభాతవార్త:**



మిత్ర ఫౌండేషన్, ఎన్‌ఆర్‌ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో జిల్లా స్థాయిలో నాల్గో స్థానం సాధించిన వైరా మండలం రెబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని తిరుమలదాసు మాధురికి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దొడ్డా వరప్రసాద్, కిరణ్‌కుమార్, నర్సింహారావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**- కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు**



**కామేపల్లి, మే 17 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ముచ్చర్ల టౌన్ ఫీడర్ లో విద్యుత్ లైనుకు ఆటంకం కలిగిస్తున్న చెట్ల కొమ్మలు తొలగించడంతో పాటు ట్రా న్స్ ఫార్మర్ల మరమ్మతు పనులు ఆదివా రం నిర్వహిస్తున్నట్లు కొత్త లింగాల ఏ ఈ ఎన్.శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఈ నేపథ్యంలో ముచ్చర్ల, జాస్తిపల్లి గ్రామాలలో ని ఏరియాలలో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని గమనించి వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# జంగాల కాలనీ డ్రైనేజీలు శుభ్రం చేయించిన ఏఎంసీ చైర్మన్

**సత్తుపల్లి మే 17 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు జవహర్ నగర్ లో గల జంగాల కాలనీలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ తో ఎంతో కాలం నుంచి ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎమ్మెల్యేఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ కే నరసింహం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు శనివారం జెసిబి తో శుభ్రం చేయించడం జరిగింది. ఈ కాలనీ లోని పలు వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ చెత్తాచెదారంతో నిండి అస్తవ్యస్తంగా ఉండటంతో వర్షం వచ్చిన నీళ్లు వాడుకున్న నీళ్లు సైతం డ్రైనేజీలో నిలిచిపోవడంతో ప్రజలు అవస్థలు పడుతూ వస్తున్నారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు స్పందించి మున్సిపల్ కమిషనర్ కె నరసింహ ఆదేశాలు ఇవ్వటంతో స్థానిక ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు జెసిబి తో దగ్గర ఉండి కాలనీలోని వీధులలో అన్ని డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త చదరాన్ని శుభ్రం చేయించి మురుగునీరు వెళ్ళటానికి వీలు కల్పించారు. ఈ కాలనీలో విద్యుత్ సమస్య, డ్రైనేజీ సమస్య, ఇల్లు సమస్య, ఎప్పటినుండో ఉన్నప్పటికీ ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ శాఖ అధికారులు ముందుకు



వచ్చి 80 విద్యుత్ స్తంభాలకు మున్సిపల్ నిధులు 14 లక్షల 35 వేలు విద్యుత్ శాఖకు కట్టడం జరిగింది. అలాగే 40 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని, ఈరోజు శనివారం డ్రైనేజీ సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు, ఏ ఏం సి చైర్మన్ దోమ ఆనందబాబుకు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ లకుజంగాల కాలనీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మామిళ్ళపల్లి కృష్ణయ్య అస్తమయం...

**- పెద్ద తరం కృష్ణయ్య ఇకలేరు...**

**- కిష్టారంలో విషాద ఛాయలు...**

**సత్తుపల్లి మే 17 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందినపాత తరం వ్యక్తుల్లో ఒకరైన మామిళ్ళపల్లి కృష్ణయ్య (85) హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు. కృష్టారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా 1981 నుంచి 1988 వరకు పనిచేశారు. ప్రస్తుతం కిష్టారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగామామిళ్ళపల్లి కృష్ణయ్య కొనసాగుతున్నారు. గత రెండు రోజుల క్రితం ఇంటి వద్ద కిందపడడంతో కాలికి దెబ్బ తగలటంతో కుటుంబీకులు హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. శనివారం



ఉదయం గుండెలో తీవ్రంగా నొప్పి రావడంతో కృష్ణయ్య ఆసుపత్రిలోని మృతి చెందినట్లు తెలిపారు. గ్రామంలో పెద్ద తరహా వ్యక్తుల్లో ఒకరైన కృష్ణయ్య అందరితో కలిసి మెలిసి ఉంటూ మంచి పేరు పొందారు ఆయన అకాల మరణం తోగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కృష్ణయ్యకు హరిబాబు, విజయబాబు,ఇద్దరు కుమారులు సంతానం. ప్రజల సందర్శనార్థం ఆయన మృతదేహాన్ని ఆదివారం స్వగృహంలో ఉంచనున్నారు సోమవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబీకులు తెలిపారు. మామిళ్ళ పల్లి కృష్ణయ్య అకాలమృతి పట్ల పలు రాజకీయ పార్టీలకు చెందిన వారు స్వచ్ఛంద సంస్థల వారు సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**కల్లూరు, మే 17, ప్రభాతవార్త:**

కల్లూరు మండలం, లక్ష్మి పురం రాళ్ళ బంజర్ గ్రామం లో భూక్యా పంతులు, అలివేలు కుమారుడు వరుడు చి. బద్రు, వధువు చి. ప్రియాంక వివాహ వేడుకలో డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు,కల్లూరు మండలం, కల్లూరు పట్టణం, లక్ష్మి పురం గ్రామ కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..



# నిధుల విడుదల కోసం కాంట్రాక్టర్ల నిరీక్షణ

**- పెండింగ్ నిధులు విడుదల చేయని ప్రభుత్వం**

**- మండలంలో 24 ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తైన పనులు**

**- పాఠశాలలకు తాళాలు వేస్తామంటున్న బాధితులు?**

**కారేపల్లి మే 17 ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని లక్ష్యం మంచిదే కానీ పనులు పూర్తిచేసి నెలలు దాటుతున్న బిల్లులు చెల్లింపుల్లో జరుగుతున్న తీవ్ర జాప్యం పలువురు మాజీ సర్పంచులకు ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పలువురు పనులు ప్రారంభించినప్పుడు సర్పంచులుగా కొనసాగిన వారు నేడు మాజీ లయ్యారు దీంతో చేసిన పనులకు బిల్లులు చెల్లింపులు ఎన్ని నెలలు పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు సింగరేణి మండలం లో మన ఊరు మనబడి కార్యక్రమానికి సంబంధించి పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలని జిల్లా అధికారులు ఆదేశించిన మేరకు సంబంధిత కాంట్రాక్టర్లు అప్పులు చేసి పనులు పూర్తి చేశారు అయితే నిధుల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పూర్తయిన పనులకు పైకము వడ్డీలకు తీసుకువచ్చి పూర్తి చేస్తే బిల్లుల చెల్లింపులో ఎందుకు జాప్యం జరుగుతుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ నెలాఖరులోపు బిల్లులు చెల్లించకపోతే పాఠశాలలకు తాళాలు వేసి ఆందోళన చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంటుందని తెలిపారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలంలో మన ఊరి మనబడి కార్యక్రమం కింద మండలంలో 42 పాఠశాలల్లో 24 ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులు పూర్తయ్యాయి ప్రస్తుతం కొన్ని పాఠశాలల్లో పనులు నిర్వహిస్తున్నారు కాగా చేసిన పనులకు సంబంధించి సుమారు 50 లక్షల రూపాయలకు పైగా ప్రభుత్వం బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగాప్రభుత్వ పాఠశాలల రక్షణకు ప్రహరీల, నిర్మాణం తాగునీటి




సౌకర్యం, వంట గదులు, ఫ్లోరింగ్, విద్యుత్ సౌకర్యం, మూత్రశాలలు, ఫర్నీచర్, మధ్యాహ్న భోజనం చేసేందుకు డైనింగ్హాల్స్ నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు సర్కార్ నిధులు మంజూరు చేసింది. జాతీయ ఉపాధిహామీ పథకం నిధులను ఈ పనులకు కేటాయించారు. పేరుపల్లి రెండు ప్రాథమిక పాఠశాలలో పనులు పూర్తి చేసిన మాజీ సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావుకు 13 లక్షల రూపాయలకు పైగా పెండింగ్ బిల్లులు రావలసి ఉంది ఇప్పటివరకు కేవలం మూడు లక్షల 4000 రూపాయలకు వచ్చినట్లు తెలిపారు అదేవిధంగా సూర్య తండ మాజీ సర్పంచ జర్పుల శాంతి హచ్కు 8 లక్షలకు పైగా భాగ్యనగర్ తండా సర్పంచి ఇస్లావత్ సుజాత బన్సీలాల్ సుమారు 12 లక్షల పైగా పూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది ఇకపోతే కొన్ని పాఠశాలలకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండడంతో అసంపూర్తి పనులు జరిగాయి ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పూర్తయిన పనులకు బకాయిలు చెల్లించడంతోపాటు అసంపూర్తిగా ఉన్న పనులను పాఠశాలలో ప్రారంభించే లోపు పూర్తి జాగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి జయరాజును వివరణ అడగ్గా 24 పాఠశాలల్లో మన ఊరు మన బడి కింద ప్రారంభించిన పనులు పూర్తయ్యాయని పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటుందన్నారు.




# ఆరు గ్యారెంటీల అమలుకై.. రేపు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**పెనుబల్లి, మే 17, ప్రభాతవార్త:**



సిపిఎం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం కై 19వ తారీకు ఎమ్మార్వో కార్యాలయం ముందు నిర్వహించాలని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు పిలుపునిచ్చారు. శనివారం నిర్వహించిన సర్వే లో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పేదలందరికీ ఇవ్వాలని, రాజీవ్ వికాస్ పేరు మీద ఇచ్చే లోను పార్టీలకతీతంగా అందరికీ ఇవ్వాలని, మహిళలకు 2500 తక్షణమే ఇవ్వాలని, రైతు భరోసా నాలుగు ఎకరాల వరకే ఇచ్చారు మిగిలిన వారికి తక్షణమే రిలీజ్ చేయాలని, బ్రహ్మాలకుంట,లంకపల్లి, పార్థసారథి పురం గ్రామాలలో కడుపేదలైన గిరిజనులకు పోడు భూములకు కరెంటు సౌకర్యం కల్పించాలని, రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలని, సర్వేల పేరుతో లేట్ చేయటం సరి కాదని ఆయన అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరపతి రావు మాట్లాడుతూ అనేక గ్రామాల్లో పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఇంటి సౌకర్యం, లేక బ్యాంకు రుణాలు అందక, కనీస అవసరాలు తీర్చుకోలేని దీనస్థితిలో ఉన్నారని మా సర్వేలో వెల్లడైందని వాటి పరిష్కారం కోసం 19వ తారీఖున ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సర్వే కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తడికమళ్ళ చిరంజీవి, రాజునేని మంగమ్మ, బేతి తిరుపతమ్మ, రజిని, కృష్ణకుమారి, రంబాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు చిట్టెమ్మ మృతి..

**- నివాళులర్పించిన ఎమ్మెల్యే**



కొత్తూరు చిట్టెమ్మ ఫైల్ ఫోటో

**సత్తుపల్లి మే 17 ప్రభాతవార్త :**

సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కోదండ రామాలయం కమిటీ అధ్యక్షులు స్వర్గీయ కొత్తూరు జాలేశ్వరరావు సతీమణి కొత్తూరు చిట్టెమ్మ (77) శనివారం మృతి చెందారు. ఆమెకు కుమారుడు కుమార్తె ఇద్దరు సంతానం. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయనందు పట్టణం లోని నేతాజీ రోడ్ లోని స్వగృహానికి వెళ్లి కొత్తూరు రాజేష్ అమ్మ కీ "శే "లు కొత్తూరు చిట్టెమ్మ పార్ధివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరంవారి కుమారుడు కొత్తూరు రాజేష్ ను ఓదార్చి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, కమల్ పాషా, కొత్తూరు రాజా, పి ఎల్ ప్రసాద్, సత్తుపల్లి పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## కిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మండల ఏవో రామడుగు వాణి**

కూసుమంచి, మే 17 (ప్రభాతవార్త) :



విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కూసుమంచి మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. శనివారం మండలంలోని జుజ్జులరావుపేట, చౌటపల్లి గ్రామాలలో రైతుగుర్తింపు కార్డు కొరకు నమోదు కార్యక్రమం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి రైతులకు అవగాహన కల్పించారు. విత్తనాలు కొనుగోలు చేసిన తరువాత రశీదులను, విత్తనాల సంచులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు గమనిస్తే, ఎట్టి పరిస్థితులలో అటువంటి వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయరాదని, వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందివ్వాలని కోరారు. వేసవిలో లోతు దుక్కుల ప్రాముఖ్యత, భూసార పరీక్షల ఆవశ్యకత, జీవన ఎరువులు, సేంద్రియ ఎరువుల ప్రాముఖ్యత, పామాయిల్ సాగు వల్ల ఉపయోగాలు, సబ్సిడీ విధానం పచ్చిరొట్ట ఎరువుల ఉపయోగాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్, సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి రిపోర్టర్ కుటుంబసభ్యులకు మాజీ ఎమ్మెల్యే కందాళ పరామర్శ..

కూసుమంచి, మే 17 (ప్రభాతవార్త) :



పాలేరు మాజీ ఎమ్మెల్యే కందా ఉపేందర్ రెడ్డి కూసుమంచి మండలంలో శనివారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఇటీవల మండలకేంద్రానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మాతృమూర్తి బోనగిరి వెంకటవీరమ్మ మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నరసింహారావు తండ్రి ఆంజనేయులుకు ధైర్యం చెప్పారు. ఇలాంటి సందర్భాలలోనే గుండె ధైర్యం చేసుకుని ఉండాలని సూచించారు. మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, మల్లీడి వెంకన్న, ఆసిఫ్ పాషా, ఇంటూరి శేఖర్, వీరవెల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## 19న జరిగే తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పిలుపు**

నేలకొండపల్లి, మే 17 ప్రభాతవార్త:

ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా భారత సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ, భారత జవాన్ల వీరోచిత పోరాటానికి సెల్యూట్ చేస్తూ ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5గంటలకు ఖమ్మం నగరం లోని లకారం ట్యాంక్ బండ్ నుంచి సర్దార్ పటేల్ స్టేడియం వరకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న తిరంగా యాత్రను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, పార్టీ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి నందు విలేకరులతో నున్నా రవికుమార్ మాట్లాడుతూ.. ఈ నెల 19వ తేదీన ఖమ్మం నగరంలో జరగనున్న తిరంగా యాత్రలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, జాతీయ వాదులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కోటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం బలోపేతం చేసేందుకు కృషి చేయాలి

**-టిడిపి పాలేరు నియోజకవర్గం పరిశీలకుడు అప్పారావు, ఇంచార్జ్ కరుణాకర్ పిలుపు**

నేలకొండపల్లి, మే 17 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని టిడిపి పాలేరు నియోజకవర్గం పరిశీలకులు మల్లెంపాటి అప్పారావు, టిడిపి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ పిలుపు నిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి అభ్యర్థులను గెలిపించాలని వారు చెప్పారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర, జిల్లా టిడిపి పార్టీ ఆదేశాల మేరకు శనివారం నేలకొండపల్లి నందు మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిడిపి పాలేరు నియోజకవర్గం పరిశీలకులు మల్లెంపాటి అప్పారావు, టిడిపి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ మాట్లాడుతూ టిడిపి మండల కమిటి ఎన్నికల విధి విధానాలను వివరించి చెప్పి దిశా నిర్దేశం చేసారు. సంస్థాగత ఎన్నికలలో భాగంగా అన్ని గ్రామాల నుంచి టిడిపి గ్రామ కమిటిల అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ సమావేశంకు మండల తెలుగుదేశం పార్టీ లోని వివిధ స్థాయిల నాయకులు, కార్యకర్తలు, టిడిపి గ్రామశాఖల అధ్యక్ష,కార్యదర్శులు, అనుభంధ సంఘాల నాయకులు హజరైనారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా, మండల నాయకులు సూరపనేని రామకృష్ణ, నూక హనుమంతరావు, నలమాసు మల్లయ్య, గడిపూడి వెంకటేశ్వరరావు, గోగినేని వెంకట సీతారామారావు, పావులూరి వెంకటేశ్వరరావు, అక్కినేని నాగేశ్వరరావు, తీగ వెంకటేశ్వర్లు, పచ్చా సీతారామయ్య, వీసం శ్రీనివాసరావు, గుండు శ్రీనివాసరావు, నలమల వెంకటేశ్వర్లు, మురుకొండ అచ్చయ్య, రావెళ్ళ వెంకటేశ్వర్లు, తాటికొండ నాగేశ్వరరావు, వంకాయలపాటి పద్మ, కారంగుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## జీవనశైలి మార్పుతో హైపర్‌టెన్షన్‌ను తగ్గించుకోవచ్చు

**-పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చా శ్రావణ్‌కుమార్**

నేలకొండపల్లి, మే 17 ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరు తమ జీవనశైలిలో మార్పులు తీసుకున్నట్లయితే హైపర్‌టెన్షన్‌ను నివారించుకోవచ్చునని నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవైద్యాధికారి డాక్టర్ రచ్చా శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. ప్రపంచ హైపర్‌టెన్షన్ డేను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి పిహెచ్‌సి ఆధ్వర్యంలో పైనంపల్లి టోల్‌గేట్ వద్ద 30 మంది హైవే నిర్మాణ కార్మికులకు హైపర్‌టెన్షన్, డయాబెటిస్‌కు సంభందించిన పరీక్షలను నిర్వహించారు. వీరిలో ఒకరికి కొత్తగా హైపర్‌టెన్షన్ ఉన్నట్లు వైద్యులు గుర్తించి మందులు ఇచ్చి తదుపరి పదిహేను రోజులకు ఫాలో పరీక్ష నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు రావాలని సూచించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ హైపర్‌టెన్షన్ యొక్క తీవ్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి కార్మికులకు అవగాహన కల్పించారు. రక్తపోటు అనేది నిశ్శబ్ద వ్యాధి అని ఎటువంటి లక్షణాలు లేకుండానే మానవ శరీరాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా పరీక్షలు చేయించుకోవాలని ఆయన చెప్పారు. అధిక రక్తపోటు వలన గుండెకు సంభందించిన వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదన్నారు. ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడి లేకుండా చూసుకోవాలని, ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిహెచ్‌సి హెచ్ఇవోలు చంద్రశేఖర్‌రావు, బి.వీరన్న, సిస్టర్ నాగమణి, పారా మెడికల్ సిబ్బంది మధు, పైనంపల్లి టోల్‌గేట్ మేనేజర్, పాల్గొన్నారు.







## ఉచిత మెగా వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి

**- ఎన్.జి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు**

నేలకొండపల్లి, మే 17 ప్రభాతవార్త:



ఈ నెల 18వ తేదీన నేలకొండపల్లి లోని సిపియం కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు నూతక్కి గంగాధర్ రావు (ఎం.జి.ఆర్ )ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత మెగా వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని ఎన్.జి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి ఆహార అలవాట్ల వలన ప్రజలు వివిధ రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారన్నారు. యుక్త వయసు నుండి బీపీ, షుగర్, థైరాయిడ్, జీర్ణకోశ వ్యాధులు, గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులు, మోకాళ్ళ నొప్పులతో పాటు ఇంకా అనేక రకాల వ్యాధులు సంక్రమిస్తున్నాయన్నారు. చిన్న సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తులు, చిరు వ్యాపారం చేసుకుని జీవించే సామాన్య ప్రజానీకానికి వ్యాధులు సంక్రమించిన యడల వైద్య ఖర్చులు భరించడం చాలా కష్టతరంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో సమాజమే దేవాలయంగా, ప్రజలే దేవుళ్ళుగా భావించి సామాజిక సేవా భావంతో నిరంతరం రాజకీయాలకతీతంగా కష్టజీవులు, చిన్న సన్నకారు రైతుల పక్షాన జీవితాంతం కృషిచేసిన అమరజీవి నూతక్కి గంగాధరరావు పేరుతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. గత 29 నెలలుగా నేలకొండపల్లి లోని సిపియం కార్యాలయంలో ప్రతి నెల రెండవ ఆదివారం వైద్య నిపుణులచే ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు బీపీ, షుగర్, గ్యాస్, బ్లడ్ క్యాన్సర్ లకు సంబంధించిన మందులు నెలకి సరిపడా మందులు కేవలం రూ.100లకే అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. వీటితోపాటు ప్రతి నెల ఉచిత కంటి వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. గత 28 నెలలుగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలలో వచ్చిన అనుభవాలు, డాక్టర్లు చేసిన సూచనలతో సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లచే ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయుటకు నిర్ణయించామన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రముఖ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ ప్రారంభిస్తారన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఏటుకూరి రామారావు ఎంబిబిఎస్, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, డాక్టర్ లింగా సాయిభార్గవ్ ఎండి, డిఎం కార్డియాలజీ, డాక్టర్ మురుకొండ వినోద్ బాబు ఎండి, డిఎం, నెఫ్రాలజీ, డాక్టర్ దొంతల అభిషేక్ ఎమ్మెస్, ఎంసిహెచ్, న్యూరాలజీ, (గోల్డ్ మెడలిస్ట్), డాక్టర్ బుగ్గవీటి గౌతమ్ ఎంబిబిఎస్, ఎంఎస్, ఆర్థోపెడిక్, డాక్టర్ పి చంద్రశేఖర్ ఎంబిబిఎస్, ఎంఎస్, జనరల్ సర్జరీ అండ్ లాప్రోస్కోపిక్, డాక్టర్ గుడిపూడి రాజేష్, ఈఎన్టి (చెవి ముక్కు గొంతు ప్రత్యేక వైద్య నిపుణులు), డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్, ఎండి, కన్సల్టెంట్ ఫిజీషియన్, డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్ ఎంబిబిఎస్, పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 9490098225, 9030897480, 9949592544, 9110 364581 నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్. జి.ఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మధిరలో భూగర్భ కేబుల్ వ్యవస్థతో విద్యుత్ సరఫరా

## రూ 40 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు

## అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించిన డిప్యూటీ సీఎం

**మధిర మే 17 ప్రభాతవార్త**

మధిర నియోజకవర్గ కేంద్రంలో భూగర్భ కేబుల్ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరా చేసే ప్రతిపాదనలకు అధికారులు సిద్ధం చేశారు. సుమారు రూ.40 కోట్ల అంచనా తో తయారుచేసిన ఈ ప్రతిపాదనలను శనివారం ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి తో పాటు జిల్లా యంత్రాంగం మధిర కు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేసింది. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పలు అభివృద్ధి పనుల భూమి పూజలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క తన పర్యటనను ముగించుకొని హైదరాబాద్కు వెళ్ళవలసిన ఆయన మధిరకు చేరుకున్నారు. ముందస్తు గా డిప్యూటీ సీఎం మధిర పర్యటన షెడ్యూల్లో లేదు. ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డిని మధిరకు వెళ్లి పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిసింది. కాగా ఆయన భద్రాద్రి జిల్లా పర్యటన పూర్తిచేసుకుని మదిరకు చేరుకోవడం, భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించి ఆయన అధికారులకు సూచించిన విధంగా విద్యుత్ శాఖ అధికారులు తయారుచేసిన సుమారు రూ. 40 కోట్ల అంచనాతో 18 కిలోమీటర్ల 11 కెవి కేబుల్ వర్క్స్, 12 కిలోమీటర్లు ఎల్ టి కేబుల్ వర్క్స్ సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేశారు. దీనిలో భాగంగా మధిర పట్టణంలో ఆత్కూరు క్రాస్ రోడ్ నుండి నందిగామ బైపాస్ రోడ్డు వరకు అలాగే ఆర్ వి కాంప్లెక్స్ నుండి ఆర్టీసీబస్టాండ్ వరకు భూగర్భ కేబుల్స్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యేవిధంగా నివేదికలు పొందుపరిచారు. ప్రతిపాదన యొక్క కూడిన ప్లాన్ మ్యాప్ ను నివేదికను ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు చూపి వివరాలను వెల్లడించారు. మ్యాప్ తో పాటు నివేదిక ప్రతిపాదనలు పరిశీలించిన డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. అనంతరం సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మధిర పట్టణంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి డిప్యూటీ సీఎం సూచనల మేరకు అధికారులకు తగు సూచనలు సలహాలు సూచించారు. మధిర అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థకు సంబంధించి ఇప్పటికే ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకోవడం జరిగిందని త్వరలోనే ఈ పనులకు సంబంధించి అనుమతులు మంజూరు కావడంతో పాటు పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు సిఎండి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఖమ్మం సర్కిల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసచారి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎస్ఈ రంజిత్ రెడ్డి, మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, విద్యుత్ శాఖ డిఇ లు శ్రీనివాసరావు, హీరాలాల్, ఏడీఈ లు అనురాధ, కిరణ్ చక్రవర్తి, నాగమల్లేశ్వరరావు లతోపాటు మధిర సబ్ డివిజన్ ఏఈ లు అనిల్ కుమార్, అనూష, మైథిలి, గణేష్ లు పాల్గొన్నారు.



# విద్యతోనే సమాజంలో అసమానతలను తగ్గించే అవకాశం

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, మే 17, ప్రభాత వార్త :**

చదువు కోసం చేసే సేవ శాశ్వతంగా నిలిచి పోతుందని, విద్యార్థులు బాగా చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, మరో నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థులకు శ్రీ మిత్ర ఫౌండేషన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు లక్షల విలువైన ప్రోత్సాహక నగదు, ల్యాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్!!ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ..విద్యార్థులు మన భవిష్యత్తు పౌరులు మాత్రమే కాక, దేశ అభివృద్ధికి పాలకులు కావాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని అవకాశాల్లో ముందంజలో ఉండాలని, ఇలాంటి ప్రోత్సాహకాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. మనం ఎక్కడ, ఏ ప్రాంతంలో పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం వంటి అంశాలు మన చేతిలో లేవని, మనం చేసే శ్రమతో మన పరిస్థితులను మార్చుకోవచ్చని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తగ్గించేందుకు విద్య ఎంత గానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వృద్ధులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్ లు, సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థలకు ల్యాప్ టాఫ్ లు కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, శ్రీ మిత్రా గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్, డైరెక్టర్లు రంగా శ్రీనివాస్, పాలవరపు శ్రీనివాస్, చారుగుండ్ల రవికుమార్, చెరుకూరి యుగేందర్, నాగసాయి గ్యాస్ నగేష్, ఎన్ఆర్ఐ బాధ్యులు బయ్యన్న బాబు, బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, పసుమర్తి రంగారావు, వాసిరెడ్డి శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో ఏ రాష్ట్రానికీ లేదు

## - డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## కొత్తగూడెంలో పలు విద్యుత్ సబ్స్టేషన్లకు శంకుస్థాపన చేసిన డిప్యూటీసీఎం

**కొత్తగూడెం, మే 17 - ప్రభాతవార్త:**

కొత్తగూడెంలో పలు విద్యుత్ సబ్స్టేషన్లకు శంకుస్థాపన చేసిన అనంతరం కొత్తగూడెం కలెక్టరేట్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో ఏ రాష్ట్రానికి లేదు పదేళ్లు ఫామ్ హౌస్ లో పడుకొని, ప్రజల సొమ్ము దుబారా చేసి ప్రస్తుతం రా ష్ట్రఎదుగుదల చూడలేక అడ్డగోలుగా మాట్లాడే వారికి అభివృద్ధి తోనే సమాధానం చెబుతాంగిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవి నష్టపోకుండా ఉండేలా ఇందిరా సౌర జలవికాసాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. గిరిజనులపై ఒక్క రూపాయి భారం లేకుండా ఈ పథకం కోసం 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నాంఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే లేనంత విద్యుత్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా చేశాము.. ఈ రాష్ట్రంలో కరెంటు తెచ్చిందే కాంగ్రెస్ కెసిఆర్ తెచ్చింది లేదు ..ఇచ్చింది లేదు ప్రాజెక్టుల నుంచి సాగునీటి కాలువలకు భూ సేకరణ చేస్తామన్నారు. కాలువలు లేకుండా ప్రాజెక్టులు కట్టిన వృధా రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పక్కా ప్రణాళికతో ముందుకు పోతోంది గోదావరి నదిపై నావిగేషన్ కు అధ్యయనం చేయిస్తాంతెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి ఈ దేశంలో ఏ రాష్ట్రానికి లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన కొత్తగూడెం జిల్లాలో పలు విద్యుత్ సబ్స్టేషన్లకు, పాల్వంచలో హై లెవెల్ బ్రిడ్జి పండ్లకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా కొత్తగూడెం కలెక్టరేట్లో ప్రసంగించారు. రాష్ట్రంలో సాఫ్ట్వేర్, ఫార్మా, విద్యుత్తు, హెల్త్, హౌసింగ్ వంటి పరిశ్రమలతో పాటు



సంక్షేమ పథకాలతో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుంది అన్నారు. పదేళ్ల ప్రజల సొమ్ము దుబారా చేసి ఇంట్లో పడుకున్న వారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలను చూసి ఓర్వలేక అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, వారందరికీ అభివృద్ధి తోనే సమాధానం చెబుతామని డిప్యూటీ సీఎం అన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవి నీ కాపాడుకునేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకువస్తున్నామని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు అలాగే కృష్ణ పరివాహక ప్రాంతంలోని గిరిజనులకు ప్రతి మూడు నెలలు, ఆరు నెలలకు ఆదాయం వచ్చేలా ఇందిరా గిరి జిల్లా వికాసం పథకాన్ని రూపొందించాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే బోర్లు వేయించి సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించి, డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఏర్పాటుచేసి ఉద్యాన శాఖ ద్వారా అవకాడో, వెదురువంటి పంటలు సాగు చేయిస్తాం అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ఈ పథకాన్ని ప్రారంభించబోతున్నాం గిరిజనులపై ఒక్క రూపాయి భారం పడకుండా 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

2023-24లో రాష్ట్రంలో 15వేల మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఉండగా గత పాలకులు అది కూడా సక్రమంగా చేయలేకపోయారని అన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఈ మార్చిలో 17,162 మెగావాట్ల పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశామని డిప్యూటీ సీఎం వివరించారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఈ విద్యుత్ డిమాండ్ ఏర్పడలేదు అన్నారు. థర్మల్ పవర్ తో పాటు హోస్టల్లో అందుబాటులో ఉన్న సోలార్, హైడల్, విండ్ పవర్ను వినియోగంలోకి తీసుకురానున్నట్టు అన్నట్టు తెలిపారు. 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికల రూపొందించుకొని ముందుకు పోతుందని తెలిపారు. ఈ రాష్ట్రంలో కరెంటు తెచ్చింది కాంగ్రెస్ ఇచ్చింది కాంగ్రెస్ మాత్రమే..

కెసిఆర్ పరిపాలనలో ఆయన తెచ్చింది లేదు ఇచ్చింది లేదు అన్నారు. సీతారామ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టుగా ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. ప్రాజెక్టు కాలువలకు కావలసిన భూసేకరణ చేపట్టాలని అందుకు అవసరమైన నిధులను విడుదల చేస్తామన్నారు. ప్రాజెక్టులు నిర్మించి సాగునీటి కాలువలు నిర్మించకపోవడంతో ఉపయోగ ఉండదని, బ్యారేజీలు, రిజర్వాయర్లు కట్టి వదిలేస్తే సముద్రం లో నీళ్లు ఉన్నట్టే కానీ ఉపయోగం ఉండదు అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఏ ప్రాజెక్టు నుంచి ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని, లక్ష కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం నుంచి కూడా ఒక ఎకరం సాగునీరు అంద లేదు అన్నారు. డిండి, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత అక్రమంలో పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది అన్నారు.

కేంద్ర నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులు, అభివృద్ధి పనుల గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఢిల్లీలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిన డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎంపీలంతా కలిసి కేంద్ర మంత్రులతో సంప్రదింపులు జరుపుతారని, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంత్రులు కూడా ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులు అధికారులను కలుస్తారని వివరించారు. మన రాష్ట్ర ఎంపీలకు కావలసిన పూర్తి సమాచారం అందించాం, వారు చక్కగా పనిచేస్తున్నారని కితాబు ఇచ్చారు.

రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ సమగ్ర ప్రణాళికలతో ముందుకు పోతుంది అన్నారు. రాష్ట్రం లోని అనేక జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, రీజినల్ రింగ్ రోడ్డుకు ఔటర్ రింగ్ రోడ్డుకు మధ్య ఫార్మా, అగ్రికల్చర్, హౌసింగ్ వంటి పలు రకాల క్లస్టర్లను నిర్మించబోతున్నట్టు తెలిపారు. రాష్ట్రానికి సి పోర్టు లేదు రోడ్డు మార్గం ద్వారానే రవాణా జరుగుతుంది. రాష్ట్రంలో గోదావరి నదిపై రవాణాకు ఉన్న అవకాశాలనుపై అధ్యయనం చేయిస్తామని, అవకాశం ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు క్యాబినెట్ సృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటానని డిప్యూటీ సీఎం తెలిపారు. ముందుగా నావిగేషన్ పై సమగ్ర అధ్యయనం జరిగేలా చూస్తానని తెలిపారు.

అన్ని వర్గాల పిల్లలకు ఉచితంగా ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, మొదటి దశలోనే 104 నియోజకవర్గాల్లో ఈ పాఠశాలల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి టెండర్ల ప్రక్రియ ప్రారంభించాం అన్నారు. ఒక్కో పాఠశాలకు 200 కోట్లు ఖర్చు చేస్తున్నామని సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక పద్ధతుల్లో ఈ పాఠశాలల నిర్మాణం జరుగుతుంది అన్నారు.